# సురాజ్యఉద్యమం

రాష్ట్రంలో అవినీతిపరుల ఆటకట్టించే

# కొత్త లోకాయుక్త చట్టం

(చర్చకోసం రూపొందించిన ముసాయిదా)

డా॥ జయప్రకాష్ నారాయణ్

లోక్‌సత్తా

# కొత్త లోకాయుక్త చట్టం

## ముసాయిదా

ఈ ముసాయిదా చట్టం చర్చకోసం రూపొందించబడినది.

ఈ ముసాయిదాను రాష్ట్రంలో న్యాయనిపుణులు, లాయర్లు, బార్ కౌన్సిల్ సభ్యులు, అవినీతి ప్రక్షాళనకోసం కృషిచేస్తున్న సంస్థలు, ప్రముఖులు, ఇంకా ఆసక్తిగల వారందరూ పరిశీలించి, చర్చించి సూచనలు, సలహాలు మాకు అందజేయమని కోరుతున్నాం.

**FDR and Lok Satta publication**
**2012, Hyderabad**

**H.No. 806, 8th Floor, Srinivasa Towers,**
**Beside ITC Kakatiya Hotel, Begumpet, Hyd-16**
**Ph: +91-40-2341 9949, Fax: +91-40-2341 9948**
**Email : info@fdrindia.org**
**Web : www.fdrindia.org**

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త బిల్లు, 2012

## అధ్యాయం - I
### ఉపక్రమణిక

1. పేరు, పరిధి, వర్తింపు, ఆరంభం
2. నిర్వచనాలు

## అధ్యాయం - II
### లోకాయుక్త ఏర్పాటు

3. లోకాయుక్త ఏర్పాటు
4. ఎంపిక కమిటీ సిఫార్సుమేరకు అధిపతి, సభ్యుల నియామకం
5. అధిపతి లేదా సభ్యుల ఖాళీల భర్తీ
6. అధిపతి, సభ్యుల పదవీకాలం
7. అధిపతి, సభ్యుల వేతనం, భత్యాలు ఇతర పని పరిస్థితులు
8. పదవీకాలం ముగిసిన తర్వాత అధిపతి, సభ్యులు చేసే ఉద్యోగ నియుక్తిపై ఆంక్షలు
9. కొన్ని పరిస్థితులలో సభ్యులలో ఒకరు అధిపతిగా వ్యవహరించి విధులు నిర్వర్తించడం.
10. లోకాయుక్త కార్యదర్శి, ఇతర అధికారులు, సిబ్బంది

## అధ్యాయం - III
### దర్యాప్తు వ్యవస్థ

11. లోకాయుక్త దర్యాప్తు వ్యవస్థగా అవినీతి నిరోధకశాఖ

## అధ్యాయం - IV
### ప్రాసిక్యూషన్ విభాగం

12. ప్రాసిక్యూషన్ డైరెక్టర్ నియామకం

## అధ్యాయం - V
## లోకాయుక్త ఖర్చులు

13. లోకాయుక్త ఖర్చులను రాష్ట్ర సంఘటిత నిధి భరించాలి

## అధ్యాయం - VI
## లోకాయుక్త అధికార పరిధి

14. ముఖ్యమంత్రి, మంత్రులు, చట్టసభల సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది లోకాయుక్త అధికార పరిధిలో వుండాలి.

15. లోకాయుక్త దర్యాప్తు చేస్తున్న అంశాలపై ఏ కోర్టులోనైనా, ఏ కమిటీలోనైనా జరుగుతున్న విచారణ ప్రభావం ఉండదు.

16. మెజారిటీతో నిర్ణయాలు

17. ప్రతి జిల్లాకు, మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రజల ఫిర్యాదులను విచారించే వ్యవస్థ (ఆంబుడ్స్‌మన్) నియామకం.

## అధ్యాయం - VII
## దర్యాప్తు ప్రక్రియ

18. ఫిర్యాదులు, దర్యాప్తులకు సంబంధించిన అంశాలు

19. ప్రతికూల ప్రభావానికి గురయ్యే వ్యక్తుల వాదన వినాలి

20. లోకాయుక్త ఏ ప్రజా సేవకుడి నుంచి అయినా, మరెవరి నుంచి అయినా సమాచారం మొదలైనవి కోరవచ్చు.

21. కొన్ని సందర్భాలలో లోకాయుక్త దర్యాప్తు చేయడానికి, ప్రాసిక్యూట్ చేయడానికి ముందుగా అనుమతి అవసరం లేకపోవడం.

22. ప్రజాసేవకులు ముఖ్యమంత్రి, మంత్రులు, చట్టసభల సభ్యులు అయితే వారికి వ్యతిరేకంగా దర్యాప్తుపై చర్య.

23. ముఖ్యమంత్రి,మంత్రులు, చట్టసభల సభ్యులు కాని ప్రజా సేవకుల దర్యాప్తుపై చర్య.

# అధ్యాయం - VIII
## లోకాయుక్త అధికారాలు

24. సోదా, స్వాధీనం

25. కొన్ని కేసులలో లోకాయుక్తకు సివిల్ కోర్టు అధికారులు

26. రాష్ట్రప్రభుత్వ అధికారుల సేవలు ఉపయోగించుకోవడంలో లోకాయుక్త అధికారం

27. ఆస్తుల తాత్కాలిక జప్తు

28. ఆస్తుల జప్తు ధృవీకరణ

29. అవినీతి పద్ధతుల ద్వారా సమకూడిన, సంపాదించిన ఆస్తులను, మొత్తాలను, స్వీకరించిన మొత్తాలను, పొందిన ప్రయోజనాలను కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్వాధీనం చేసుకోవడం.

30. అవినీతి ఆరోపణలు ఉన్న ప్రజాసేవకుడి బదిలీకి, సస్పెన్షన్‌కు సిఫారసు చేయడానికి లోకాయుక్తకు అధికారం

31. దర్యాప్తు సమయంలో రికార్డులను ధ్వంసం చేయకుండా నిరోధించాల్సిన ఆదేశాలు జారీ చేయడానికి లోకాయుక్తకు అధికారం

32. అధికారం అప్పగించే అధికారం

33. ఫిర్యాదులను ప్రోత్సహించడానికి బహుమతుల ఏర్పాటుకు అధికారం.

# అధ్యాయం - IX
## ప్రత్యేక న్యాయస్థానాలు

34. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోర్టులను నియోగించాలి.

35. కొన్ని సందర్భాలలో సంబంధిత రాష్ట్రాలకు అభ్యర్థన లేఖ

# అధ్యాయం - X
## లోకాయుక్త అధిపతి, సభ్యులు, అధికారులపై ఫిర్యాదులు

36. లోకాయుక్త అధిపతి, సభ్యుల తొలగింపు, సస్పెన్షన్

37. లోకాయుక్త అధికారులపై ఫిర్యాదులు

## అధ్యాయం - XI
### ప్రత్యేక కోర్టు నష్టాన్ని అంచనావేయడం, ఆ నష్టాన్ని రాబట్టడం

38. ప్రత్యేక కోర్టు నష్టాన్ని అంచనావేయడం, ఆ నష్టాన్ని రాబట్టడం

## అధ్యాయం - XII
### నిధులు, అకౌంట్లు, ఆడిట్

39. బడ్జెట్
40. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు
41. వార్షిక అకౌంట్ల వివరాలు
42. రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలు మొదలైనవి సమర్పణ

## అధ్యాయం - XIII
### ఆస్తుల పకటన

43. ఆస్తుల ప్రకటన
44. కొన్ని సంబర్భాలలో అవినీతి పద్ధతుల్లో ఆస్తులు సమకూర్చుకున్నట్టు భావించడం

## అధ్యాయం - XIV
### అపరాధాలు, జరిమానాలు

45. తప్పుడు ఫిర్యాదులపై ప్రాసిక్యూషన్, ప్రజాసేవకుడికి నష్టపరిహారం మొదలైనవి చెల్లించడం.
46. వ్యక్తులతో కూడిన సంస్థ, సంఘం, ట్రస్ట్ తప్పుడు ఫిర్యాదు

## అధ్యాయం - XV
### స్వతంత్ర సంస్థలపై కమిటీ నియామకం

47. లోకాయుక్త నివేదికలు
48. లోకాయుక్త పనితీరు పరిశీలనకు స్వతంత్ర సంస్థల కమిటీ నియామకం

# అధ్యాయం - XVI
## ఇతరాలు

49. ప్రస్తుతం అమలులో ఉన్న ఏ ఇతర చట్టం ద్వారానైనా ఉద్భవించిన అప్పీళ్లపై లోకాయుక్త అప్పిలేట్ వ్యవస్థగా వ్యవహరించడం.

50. ఏ ప్రజాసేవకుడైనా సదుద్దేశంతో చేసిన పనికి రక్షణ

51. ఇతరులు సదుద్దేశంతో చేసిన పనికి రక్షణ

52. ప్రజాసేవకులుగా లోకాయుక్త సభ్యులు, అధికారులు, ఉద్యోగులు

53. కొన్ని సందర్భాలలో వర్తించే పరిమితి

54. అధికార పరిధిపై నిషేధం

55. న్యాయ సహాయం

56. ప్రజాసేవకుల పునర్నియామకంపై నిషేధం

57. లంచం ఇచ్చేవారికి ప్రత్యేక కోర్టు నుంచి మినహాయింపు

58. చట్టానికి అధిగమించే ప్రభావం

59. నిబంధనలు రూపొందించే అధికారం

60. నిబంధనలు రూపొందించడానికి లోకాయుక్తకు అధికారం

61. నియమ నిబంధనల అమలు

62. రద్దు, పొదుపులు

63. అడ్డంకులు తొలగించే అధికారం

# ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త బిల్లు, 2012

రాష్ట్రంలోని కొందరు ప్రజాసేవకులపై తలెత్తే అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి, దానికి సంబంధించిన లేదా దాని ద్వారా తలెత్తే అంశాలకు సంబంధించి లోకాయుక్త వ్యవస్థ ఏర్పాటుకు

## అధ్యాయం I
## ఉపక్రమణిక

**1. పేరు, పరిధి, వర్తింపు, ఆరంభం :-**

1) ఈ చట్టాన్ని, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త 2012 నాటి చట్టం అనవచ్చు.

2) ఇది మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటికీ వర్తిస్తుంది.

3) రాష్ట్రప్రభుత్వం అధికార ఉత్తర్వుతో ప్రకటించిన, నియమించిన నాటి నుంచి ఇది అమలులోకి వస్తుంది;

**2. నిర్వచనాలు :-**

1. ఈ విభాగంలో మరో సందర్భంలో మినహాయిస్తే

ఎ) 'అవినీతి నిరోధక శాఖ' అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవినీతి నిరోధక శాఖ;

బి) 'బెంచ్' అంటే లోకాయుక్త బెంచ్;

సి) అధిపతి అంటే లోకాయుక్త అధిపతి;

డి) వీరికి/ వీటికి సంబంధించి చట్టబద్ధ అధికారి/ అధికారం అంటే...

i) ముఖ్యమంత్రి, అంటే విధానసభ;

ii) మంత్రిమండలి సభ్యుడు, అంటే ముఖ్యమంత్రి;

iii) మంత్రి కాకుండా చట్టసభ సభ్యుడు, అంటే

ఎ) విధానమండలి సభ్యుడు అయితే, విధానమండలి అధ్యక్షుడు; ఇంకా

బి) విధానసభ సభ్యుడు అయితే, విధానసభ స్పీకర్;

iv) రాష్ట్రప్రభుత్వ మంత్రిత్వశాఖ లేదా విభాగంలో ఒక అధికారి అంటే ఆ మంత్రిత్వ, ఆ శాఖ, ఆ విభాగానికి అధిపతిగా ఉన్న మంత్రి అధీనంలో పనిచేసే అధికారి;

v) ఒకసంస్థ, ఒక బోర్డు లేదా కార్పొరేషన్ లేదా వ్యవస్థ లేదా కంపెనీ లేదా సంఘం, లేదా స్వయం ప్రతిపత్తి గల సంస్థ (దానిని ఏ పేరుతో పిలిచినా) ఛైర్మన్ లేదా సభ్యుడు అంటే పార్లమెంట్ లేదా విధానసభ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన వ్యవస్థ లేదా రాష్ట్రప్రభుత్వం సంపూర్ణం గానో, పాక్షికంగానో నిధులు సమకూర్చే సంస్థ లేదా ప్రభుత్వం నియంత్రించే సంస్థ అంటే అలాంటి సంస్థకు బాధ్యత వహించే మంత్రిత్వశాఖకు లేదా బోర్డ్‌కు, కార్పోరేషన్‌కు లేదా వ్యవస్థకు, లేదా కంపెనీకి, లేదా సంఘానికి, లేదా స్వయం ప్రతిపత్తి గల సంస్థకు బాధ్యత వ్యవహించే మంత్రి;

vi) ఒక బోర్డు లేదా కార్పొరేషన్ లేదా వ్యవస్థ లేదా కంపెనీ లేదా సంఘం లేదా సంస్థ (దానిని ఏ పేరుతో పిలిచినా) అధికారి అంటే పార్లమెంట్ లేదా విధాన సభ చట్టంద్వారా నెలకొల్పిన, సంపూర్ణంగానో, పాక్షికంగానో, రాష్ట్రప్రభుత్వం నిధులు సమకూర్చే, నియంత్రించే సంస్థలకు, బోర్డుకు, కార్పొరేషన్‌కు, వ్యవస్థకు, కంపెనీకి, సంఘానికి, స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు చెందిన అధికారి;

vii) పైన పేర్కొన్న సబ్ క్లాజులు (i) నుండి (v) దాకా వర్తించే అంశం కిందకు రాని సందర్భం అంటే ప్రభుత్వం ఉత్తర్వు ద్వారా నెలకొల్పే విభాగం లేదా వ్యవస్థ; ఒకవేళ సబ్ క్లాజు (iv) లేదా సబ్ క్లాజు (v) కింద ప్రస్తావించిన వ్యక్తి చట్టసభ సభ్యుడు కూడా అయినప్పుడు చట్టబద్ధమైన అధికారి అంటే..

ఎ) ఆసభ్యుడు విధాన మండలి సభ్యుడు అయితే విధానమండలి అధ్యక్షుడు; ఇంకా

బి) ఆ సభ్యుడు విధాన సభ సభ్యుడు అయితే విధానసభ స్పీకర్;

ఇ) "ఫిర్యాదు" అంటే ఒక ప్రజాసేవకుడు 1988 నాటి అవినీతి

నిరోధక చట్టం ప్రకారం శిక్షించదగిన అవినీతికి పాల్పడినట్టు నిర్దిష్ట రూపంలో చేసిన ఫిర్యాదు;

ఎఫ్) "దర్యాప్తు" అంటే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 లోని సెక్షన్ 2లోని క్లాజ్ (హెచ్) లో నిర్వచించిన పద్ధతిలో దర్యాప్తు;

జి) "జ్యుడీషియల్ సభ్యుడు" అంటే లోకాయుక్త జ్యుడీషియల్ సభ్యుడిగా నియమితుడైన వ్యక్తి;

హెచ్) "లోకాయుక్త" అంటే సెక్షన్ 3 ప్రకారం నెలకొల్పిన వ్యవస్థ;

ఐ) ''అంబుడ్స్‌మన్'' అంటే చట్టంలోని 17వ సెక్షన్‌కు అనుగుణంగా లోకాయుక్త నియమించిన అధికారులు;

జె) "సభ్యుడు" అంటే లోకాయుక్త సభ్యుడు;

కె) "మంత్రి" అంటే రాష్ట్రప్రభుత్వ మంత్రి కాని ముఖ్యమంత్రి కాదు;

ఎల్) "ఉత్తర్వు" అంటే అధికార పత్రం లేదా గెజిట్‌లో ప్రచురించిన ఉత్తర్వు. ఉత్తర్వు చేయడం అన్నమాటను అదేవిధంగా అర్థం చేసుకోవాలి;

ఎం) "దర్యాప్తు" అంటే ఈ చట్టం ప్రకారం లోకాయుక్త జరిపే దర్యాప్తు;

ఎన్) "నిర్దేశిత" అంటే ఈ చట్టానికి అనుగుణంగా నిర్దేశించిన నియమాలు;

ఒ) "ప్రజాసేవకుడు" అంటే సెక్షన్ 14 లోని సబ్‌సెక్షన్ (1) కింద పేర్కొన్న క్లాజులు (ఎ) నుంచి(బి) వరకు ప్రస్తావించిన వ్యక్తి

పి) "నిబంధనలు" అంటే ఈ చట్టం కింద రూపొందించిన నిబంధనలు

క్యూ) "నియమాలు" అంటే ఈ చట్టం కింద రూపొందించిన నియమాలు;

ఆర్) "షెడ్యూలు" అంటే ఈ చట్టానికి అనుబంధంగా ఉన్న షెడ్యూలు;

ఎస్) "ప్రత్యేక కోర్టు" అంటే 1998 నాటి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 3 కింద సబ్‌సెక్షన్ (1) ప్రకారం నియమితుడైన ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు.

2) ఇక్కడ ఉపయోగించిన, వ్యక్తం చేసిన పదాలు ఈ భాగంలో నిర్వచించకుండా 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలో నిర్వచించి ఉంటే ఆ చట్టంలో వాటికి ఉన్న అర్థాలే వర్తిస్తాయి.

# అధ్యాయం II
## లోకాయుక్త ఏర్పాటు

**3. లోకాయుక్త ఏర్పాటు :-**

1) ఈ చట్టం అమలు ఆరంభం అయిన తర్వాత అధికారిక ఉత్తర్వు జారీ చేసి రాష్ట్రంలో ఈ చట్టానికి అనుగుణంగా అందే ఫిర్యాదులపై దర్యాప్తు చేసి చట్టప్రకారం శిక్షించడానికి “లోకాయుక్త” అనే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

2) లోకాయుక్తలో ఈ కింది వారు ఉండాలి.

ఎ) హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి లేదా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న వ్యక్తి లేదా సబ్‌సెక్షన్(3)లోని క్లాజ్ (బి)లో పేర్కొన్న నిర్దిష్ట అర్హతలు కలిగిన ఉత్కృష్ట వ్యక్తి అధిపతిగా ఉండాలి.

బి) ఇద్దరికన్నా తక్కువ, నలుగురి కన్నా, ఎక్కువ కాని వారు సభ్యులుగా ఉండాలి. వీరిలో 50 శాతం మంది జ్యుడిషియల్ సభ్యులు అయి ఉండాలి.

లోకాయుక్త సభ్యులు అయ్యే వారిలో యాభై శాతం మంది షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, ఇతర వెనకబడిన కులాలకు, మైనారిటీవర్గాలకు చెందినవారు, మహిళలు అయి ఉండాలి.

3) నియుక్తులు కావడానికి అర్హత కలిగిన వ్యక్తి

ఎ) జ్యుడీషియల్ సభ్యుడు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి;

బి) జ్యుడీషియల్ సభ్యుడు కాని వారు అయితే మచ్చలేని నిజాయితీ కలిగిన వారు, అవినీతి వ్యతిరేక విధానం, పరిపాలన, నిఘా, బీమా, బ్యాంకింగ్, చట్టాలు, యాజమాన్యంలో పాతికేళ్ల కన్నా, తక్కువ కాకుండా అమోఘమైన సామర్థ్యం కలిగిన వారై ఉండాలి.

4) అధిపతి లేదా సభ్యులు ఈ కిందివారు కాకూడదు

i) పార్లమెంట్ సభ్యులు, ఏ రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంత చట్టసభ సభ్యులు;

ii) నైతికంగా సిగ్గుమాలిన పనిచేసి శిక్షపడిన వారు;

iii) అధిపతిగా కానీ, సభ్యులుగా ఉండేవారు నలభై ఏళ్ల వయసునకులోపు వారు;

iv) పంచాయితీ లేదా మునిసిపాలిటీ సభ్యులు;

v) కేంద్రంలోగానీ, రాష్ట్రంలోగానీ ఉద్యోగం నుంచి తొలగించిన వారు, బర్తరఫ్ అయిన వారు;

ఇంకా ఈ పదవుల్లో ఉండేవారు మరో ఇతర లాభార్జనకు అవకాశం ఉన్న పదవిలో (అధిపతి లేదా సభ్యుడు మినహా) ఉండడం, లేదా ఏ రాజకీయ పార్టీతోనైనా సంబంధం కలిగి ఉండడం, ఏ వ్యాపారం అయినా చేస్తూ ఉండడం లేదా ఏ వ్యక్తితోనైనా కొనసాగుతూ ఉండడం తదనుగుణంగా అధిపతిగానో, సభ్యుడుగానో నియమితులయ్యే వారు ఈ క్రింది పదవుల్లో ఉంటే

ఎ) ఆ పదవులకు, లాభార్జనకు అవకాశం గల హోదాలకు రాజీనామా చేయాలి; లేదా

బి) ఏ వ్యాపారంలోనైనా ఉంటే ఆ వ్యాపార నిర్వహణతోనూ, యాజమాన్యం తోనూ సంబంధాలు తెంచుకోవాలి;
లేదా

సి) ఏ వృత్తిలోనైనా ఉంటే ఆ వృత్తిని వదులుకోవాలి.

**4. ఎంపిక కమిటీ సిఫార్సుల మేరకు అధిపతి, సభ్యుల నియామకం :-**

1) ఈ కింద పేర్కొన్న ఎంపిక కమిటీ సిఫార్సులు స్వీకరించిన తర్వాత గవర్నర్ అధిపతిగానూ, సభ్యులుగానూ నియమించాలి

ఎ) ముఖ్యమంత్రి - అధ్యక్షులు;

బి) విధాన సభ స్పీకర్ - సభ్యులు;

సి) విధానసభలో ప్రతిపక్ష, నాయకుడు - సభ్యులు;

డి) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా ఆయన నామినేట్ చేసిన హైకోర్టు న్యాయమూర్తి - సభ్యులు;

ఇ) పైన పేర్కొన్న ఎంపిక కమిటీ అధ్యక్షులు, సభ్యులు సబ్‌సెక్షన్ (1) (ఎ) నుంచి (1) (డి) కి అనుగుణంగా ఎంపిక చేసిన ప్రసిద్ధ న్యాయవేత్త - సభ్యులు;

2) ఎంపిక కమిటీలో ఏ కారణం చేతనైనా ఖాళీ ఉందన్న కారణంగా ఆ ఎంపిక చెల్లకుండా పోకూడదు.

3) అధిపతిని, సభ్యులను ఎంపిక చేయడం కోసం, ఒక జాబితాను తయారు చేయడానికి ఎంపిక కమిటీ అవసరం అనుకుంటే అవినీతి వ్యతిరేక విధానం, పరిపాలన, నిఘా, విధాన నిర్ణయాలు, బీమా, బాంకింగ్, చట్టాలు, యాజమాన్యం లేదా ఎంపిక కమిటీ భావ్యం అని భావిస్తే లోకాయుక్త అధిపతిని, సభ్యులను ఎంపిక చేయడానికి మరే అంశంలోనైన నిష్ణాతులైన వారితో కూడిన అన్వేషణ సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.

అన్వేషణ సంఘంలో కనీసం 50 శాతం మంది షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనకబడిన తరగతులకు, మైనారిటీలకు, మహిళలకు చెందిన వారై ఉండాలి.

అన్వేషణ కమిటీ సూచించిన వారిని కాకుండా ఎంపిక కమిటీ మరే వ్యక్తినైనా పరిగణించవచ్చు.

4) లోకాయుక్త అధిపతి, సభ్యుల ఎంపిక కోసం అనుసరించే విధానాన్ని ఎంపిక కమిటీయే దాపరికం లేని పద్ధతిలో నిర్ణయించుకోవచ్చు.

5) సబ్ సక్షన్(3)లో పేర్కొన్న ఎంపిక కమిటీ పని చేసే కాలం, ఆ కమిటీ సభ్యులకు చెల్లించే ఫీజు, భత్యాలు, జాబితాలో చేర్చేవారి పేర్లు నిర్దిష్ట పద్ధతిలో ఉండాలి.

**5. అధిపతి, సభ్యుల ఖాళీల భర్తీ :-**

అధిపతి, సభ్యుడి పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఏర్పడనున్న ఖాళీ భర్తీ చేయడానికి గవర్నర్ చర్య తీసుకోవాలి. లేదా ఈ చట్టంలోని అంశాలు ఆధారంగా చర్య తీసుకునేట్టు చేయాలి.

**6. అధిపతి, సభ్యుల పదవీకాలం :-**

ఎంపిక కమిటీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా గవర్నర్ తన సొంత చేవ్రాలుతో జారీ చేసే నియామకపు ఉత్తర్వుల ప్రకారం అధిపతిని, ప్రతి సభ్యుడిని నియమించాలి. అలా నియమితులైన వారు తాము ఆ పదవి స్వీకరించిన తేదీ నుంచి అయిదేళ్ల వరకు గానీ లేదా 70 ఏళ్లు నిండేత వరకు పదవిలో ఉంటారు. ఈ రెండింటీలో ఏది ముందైతే దాని ప్రకారం పదవీ విరమణ చేయాలి.

అలా నియమితులైన వారు :-

ఎ) గవర్నర్‌కు తన స్వదస్తూరితో లేఖ రాసి రాజీనామా చేయవచ్చు; లేదా

బి) ఈ చట్టంలో పేర్కొన్న పద్ధతిలో వారిని పదవి నుంచి తొలగించవచ్చు.

**7. అధిపతి, సభ్యుల వేతనాలు, భత్యాలు ఇతర పని పరిస్థితులు :-**

వేతనం, భత్యాలు, పని పరిస్థితులు

i) అధిపతికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వర్తించేవే వర్తింపచేయాలి;

ii) ఇతర సభ్యులకు హైకోర్టు న్యాయమూర్తులకు వర్తించేవే వర్తింపచేయాలి

అధిపతిని గానీ, సభ్యుడినిగాని నియమించే సమయంలో వారికి అంతకు ముందు కేంద్రప్రభుత్వ ఉద్యోగంలోనో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలోనో ఉన్నందువల్ల పింఛను (అంగవైకల్య పింఛన్ మినహా) వచ్చేటట్టయితే అధికారి వేతనంలోని లేదా సభ్యుడి వేతనంలోంచి ఈ కింద పేర్కొన్న విధంగా తగ్గించాలి.

ఎ) పింఛనుకు సమానమైన మొత్తం; ఇంకా

బి) ఈ నియామకానికి ముందు తాను అంతకు ముందు చేసిన ఉద్యోగంలో తనకు రావాల్సిన పింఛన్‌లో కొంత భాగం తగ్గించి తీసుకున్నట్టయితే ఆ మొత్తాన్ని ఈ వేతనంలోంచి మినహాయించాలి.

అయితే అధిపతిగా, సభ్యుడిగా నియమితులయ్యే వ్యక్తుల వేతనాలు, భత్యాలు, పించన్, ఇతర పని పరిస్థితులు వారికి ఈ నియామకం వల్ల అననుకూలంగా ఉండకూడదు.

**8. అధిపతి, సభ్యులు పదవీ విరమణ చేసిన తర్వాత వీరి నియామకంపై ఆంక్షలు :-**

1) పదవి నుంచి విరమించుకున్న తర్వాత అధిపతి సభ్యులు ఈ కింది నియామకాలకు అర్హులు కారు.

i) మళ్లీ లోకాయుక్త అధిపతిగా, సభ్యునిగా నియామకానికి;

ii) గవర్నర్ చేవ్రాలు, ముద్రతో చట్టంప్రకారం నియమించే ఏ దౌత్య పదవికీ, కేంద్ర పాలిత ప్రాంత పరిపాలకునిగా నియామకానికి;

iii) కేంద్ర ప్రభుత్వంలో గానీ రాష్ట్రప్రభుత్వంలో తదుపరి ఉద్యోగానికీ, లాభార్జనకు అవకాశం గల ఏ పదవికీ;

iv) పదవీ విరమణ తర్వాత అయిదేళ్ల లోపు పార్లమెంట్ ఉభయ సభలకు లేదా రాష్ట్ర చట్టసభ ఉభయ సభలకు, మునిసిపాలిటీ లేదా పంచాయితీకి పోటీ చేయడానికి;

2. సబ్‌సెక్షన్(1)లో ఏమి ఉన్నప్పటికీ ఒక సభ్యుడి పదవీకాలం అధిపతిగా గానీ, సభ్యునిగా గానీ అయిదేళ్లకు మించకుండా ఉంటే అధిపతిగా నియామకానికి అర్హులే.

**వివరణ:** ఈ సెక్షన్‌కు సంబంధించినంత వరకు సభ్యుడిని గనక అధిపతిగా నియమిస్తే సభ్యునిగానూ, అధిపతిగానూ కలిసి ఆ వ్యక్తి మొత్తం పదవీకాలం అయిదేళ్లకు మించకూడదు.

**9. కొన్ని పరిస్థితులలో సభ్యుడు అధిపతిగా వ్యవహరించి ఆ విధులు నిర్వహించవచ్చు.**

1) అధిపతి మృతి వల్ల కానీ, రాజీనామా చేయడం వల్ల కానీ ఆ పదవి ఖాళీ అయినప్పుడు గవర్నర్ ఉత్తర్వు ద్వారా ఉన్న సభ్యుల్లో అందరికన్నా సీనియర్ సభ్యుడిని మరో అధిపతిగా నియమించేదాకా అధిపతి బాధ్యతలు నిర్వర్తించమని కోరవచ్చు.

2) అధిపతిగా ఉన్న వ్యక్తి సెలవులో ఉండడం వల్ల కానీ, మరో కారణంగా గానీ తన బాధ్యతలు నిర్వర్తించలేకపోయినప్పుడు గవర్నర్ ఉత్తర్వు ద్వారా అందుబాటులో ఉన్న సీనియర్ సభ్యుడిని అధిపతి మళ్లీ విధులు నిర్వర్తించే వరకు అధిపతి విధులను నిర్వర్తించాలని కోరవచ్చు.

**10. లోకాయుక్త కార్యదర్శి, ఇతర అధికారులు, సిబ్బంది :-**

1) రాష్ట్రప్రభుత్వ కార్యదర్శి హోదాలో ఉన్న వ్యక్తి లోకాయుక్త కార్యదర్శిగా ఉండాలి. రాష్ట్రప్రభుత్వం సమర్పించిన జాబితాలో నుంచి ఒకరిని అధిపతి కార్యదర్శిగా నియమించాలి.

2) లోకాయుక్త కార్యదర్శిని, ఇతర అధికారులను, సిబ్బందిని లోకాయుక్త అధిపతి లేదా అధిపతి ఆదేశం ప్రకారం లోకాయుక్త నిర్దిష్ట సభ్యుడుగానీ లేదా అధికారులు గాని నియమించాలి.

నియమాలలో పేర్కొన్న పదవిని గానీ, పదవులను గానీ నిబంధన ప్రకారం గవర్నర్ నియమించాలి.

3) లోకాయుక్త కార్యదర్శి, ఇతర అధికారులు, సిబ్బంది పని పరిస్థితులకు సంబంధించి లోకాయుక్త నిర్దిష్టంగా రూపొందించే నిబంధనలు రాష్ట్ర చట్టసభల శాసనాలకు అనుగుణంగా ఉండాలి.

ఈ సబ్ సెక్షన్ కింద వేతనాలకు, భత్యాలకు, సెలవులకు సంబంధించిన నిబంధనలను గవర్నర్ ఆమోదించాలి.

# అధ్యాయం III
# దర్యాప్తు వ్యవస్థ

## 11. లోకాయుక్త దర్యాప్తు వ్యవస్థగా అవినీతి నిరోధక శాఖ

1) అవినీతి నిరోధక శాఖ లోకాయుక్త కోసం దర్యాప్తు వ్యవస్థగా పనిచేస్తుంది.

2) అవినీతి నిరోధక శాఖ బ్యూరో డైరెక్టర్ జనరల్‌ను ఈ కింది వారితో కూడిన కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించాలి.

ఎ) ముఖ్యమంత్రి – అధ్యక్షులు;

బి) శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు – సభ్యుడు;

సి) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా ఆయన నామినేట్ చేసిన హైకోర్టు న్యాయమూర్తి – సభ్యుడు

ఈ చట్టం అమలులోకి రావడానికి ముందు డైరెక్టర్ జనరల్‌గా ఉన్న వారు తమ పదవీకాలం ముగిసేదాకా తన విధులు నిర్వర్తించవచ్చు. అధికారాలు వినియోగించవచ్చు.

3) డైరెక్టర్ జనరల్ పదవికి మినహా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆ పై స్థాయి అధికారుల నియామకం, వారి పదవీకాలం పొడిగింపు, కుదించడం మొదలైనవన్నీ లోకాయుక్త అధిపతి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్‌తో కూడిన కమిటీ నిర్వర్తించాలి.

4) ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలలో ఏమి ఉన్నప్పటికీ అవినీతి నిరోధక శాఖ మీద అజమాయిషీ, ఆదేశాలు ఇవ్వడం లోకాయుక్త పరిధిలోనే ఉంటుంది.

5) అవినీతి నిరోధక శాఖకు సిబ్బంది అవసరాలు, శిక్షణ, సాంకేతిక సామర్థ్యాలు లోకాయుక్త ఎప్పటికప్పుడు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి సముచితమైన సిఫార్సులు చేయాలి.

6) సబ్‌సెక్షన్ (5) కింద చేసిన సిఫార్సులను సాధారణంగా రాష్ట్రప్రభుత్వం ఆమోదించి వీలైనంత త్వరగా అమలు చేయాలి; ఒకవేళ ఏ సిఫార్సులను అయినా అమలు చేయకపోతే వాటిని అమలు చేయకపోవడానికి కారణాలతో సహా ఆ వ్యవహారాన్ని రాష్ట్ర చట్ట సభ ముందుంచాలి.

# అధ్యాయం IV
## దర్యాప్తు వ్యవస్థ

**12. ప్రాసిక్యూషన్ డైరెక్టర్ నియామకం :-**

1) ఈ చట్ట ప్రకారం లోకాయుక్త ప్రజా సేవకులను ప్రాసిక్యూట్ చేయాలని చేసే ఫిర్యాదుల మేరకు ప్రాసిక్యూట్ చేయడం కోసం లోకాయుక్త ఉత్తర్వు జారీ చేయడం ద్వారా ప్రాసిక్యూషన్ డైరక్టర్ ఆధిపత్యంలో ప్రాసిక్యూషన్ విభాగాన్ని ఏర్పాటు చేయాలి; లోకాయుక్త ప్రాసిక్యూషన్ విభాగాన్ని ఏర్పాటు చేసేంతవరకు ఈ చట్టం ప్రకారం లోకాయుక్తకు అవసరమైన ప్రాసిక్యూషన్ చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తన మంత్రిత్వశాఖలకు, విభాగాలకు చెందిన అవసరమైనంత మంది అధికారులను అందుబాటులో ఉంచాలి.

2) రాష్ట్ర ప్రభుత్వంలో అదనపు కార్యదర్శి హోదాకు తగ్గనివారు ప్రాసిక్యూషన్ డైరెక్టర్‌గా ఉండాలి. ఆ వ్యక్తిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి న్యాయ వ్యవస్థ నుంచి లేదా రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగం నుంచి లేదా ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ నుంచి లోకాయుక్త నియమించాలి.

3) లోకాయుక్త ఆదేశాలమేరకు ప్రాసిక్యూషన్ డైరెక్టర్ దర్యాప్తు నివేదికకు అనుగుణంగా ప్రత్యేక కోర్టు ఎదుట కేసు దాఖలు చేయాలి. దానితోపాటు అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం శిక్షార్హమైన ఏ నేరానికి సంబంధించి అయినా ప్రజా సేవకులను ప్రాసిక్యూట్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

4) సబ్‌సెక్షన్(3) ప్రకారం నివేదికను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని 173వ సెక్షన్‌లో పేర్కొన్న అంశాల ప్రకారం దర్యాప్తు పూర్తి అయిన తర్వాత నివేదికగా పరిగణించాలి.

# అధ్యాయం V
## లోకాయుక్త ఖర్చులను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి భరించాలి

**13. లోకాయుక్త ఖర్చులను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి భరించాలి :-**

లోకాయుక్త అధిపతికి, సభ్యులకు లేదా కార్యదర్శికి లేదా ఇతర అధికారులకు లేదా సిబ్బందికి చెల్లించాల్సిన వేతనాలు, భత్యాలు, పించన్లతో సహా అన్ని ఖర్చులను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి భరించాలి. అలాగే లోకాయుక్త తీసుకునే ఫీజులు, ఇతర మొత్తాలు ఆ నిధిలో భాగంగా ఉండాలి.

# అధ్యాయం VI
## లోకాయుక్త అధికార పరిధి

**14. ముఖ్యమంత్రి, మంత్రులు, చట్టసభల సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది లోకాయుక్త అధికార పరిధిలో ఉండాలి.**

1) ఈ కింద పేర్కొన్న వారి విషయానికి సంబంధించి ఏ అంశం గురించి అయినా అవినీతి ఆరోపణలకు సంబంధించి ఫిర్యాదులు అందినప్పుడు ఈ చట్టంలోని అంశాలకు అనుగుణంగా లోకాయుక్త దర్యాప్తు చేయాలి. లేదా దర్యాప్తు చేయించాలి.

ఎ) ముఖ్యమంత్రిగా పనిచేసిన లేదా ముఖ్యమంత్రిగా ఉన్న ఏ వ్యక్తి అయినా; అయితే ఈ కింది అంశాల కారణంగా లేదా సంబంధించిన, తలెత్తిన అంశాలతో ముఖ్యమంత్రిపై వచ్చే అవినీతి ఆరోపణలను లోకాయుక్త దర్యాప్తు చేయకూడదు.

i) శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలు

ii) లోకాయుక్త అధిపతితోపాటు సభ్యులందరితో కూడిన ఫుల్ బెంచి నిర్ణయిస్తే తప్ప సభ్యులలో మూడింట రెండువంతుల మంది నిర్ణయిస్తే తప్ప దర్యాప్తు చేయకూడదు.

ఒకవేళ విచారణ రహస్యంగా జరిగినప్పుడు, ఫిర్యాదును తోసిపుచ్చవచ్చునని లోకాయుక్త నిర్ధారిస్తే ఆ విచారణకు సంబంధించిన రికార్డులను ప్రచురించకూడదు. లేదా ఎవరికీ అందుబాటులో ఉంచకూడదు;

బి) రాష్ట్రంలో మంత్రిగా ఉన్న మరే వ్యక్తి గానీ;

సి) రాష్ట్ర చట్టసభ సభ్యునిగా ఉన్న ఏ వ్యక్తి గానీ;

డి) స్థానిక సంస్థలలో ఎన్నికైన పదవులలో ఉన్న వ్యక్తిగానీ, నామినేట్ అయిన వ్యక్తిగానీ;

ఇ) 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్(2)లోని సబ్‌క్లాజ్ (సి) లోని (i), (ii) లో పేర్కొన్నట్టుగా ప్రజా సేవకులుగా నిర్వచించిన వ్యక్తులు పదవిలో ఉన్నప్పుడుగానీ, లేదా రాష్ట్ర వ్యవహారాలతో సంబంధం ఉన్న వారిని గానీ;

ఎఫ్) పార్లమెంట్ లేదా రాష్ట్ర చట్టసభ చేసిన చట్టం ప్రకారం క్లాజ్ (డి)లో పేర్కొన్నట్టుగా బోర్డు లేదా కార్పొరేషన్ లేదా సంస్థ లేదా కంపెనీ లేదా ట్రస్ట్ లేదా స్వయం ప్రతిపత్తి గల సంస్థ (ఏ పేరుతో పిలిచినప్పటికీ) లేదా రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ ఆర్థిక సహాయంతోగానీ, పాక్షిక ఆర్థిక సహాయంతో నడుస్తున్న లేదా ప్రభుత్వ నియంత్రణలోని సంస్థలో పనిచేస్తున్న అధికారులు అందరూ, ఉద్యోగులు;

జి) రాష్ట్రప్రభుత్వ సంపూర్ణ ఆర్థిక సహాయంతోగానీ పాక్షిక ఆర్థిక సహాయంతో గాని నడుస్తున్న అప్పటికి అమలులో ఉన్న చట్టం ప్రకారం నమోదు అయిన సంఘంలో, సంస్థలో, ట్రస్ట్‌లోగానీ డైరెక్టర్, మేన్‌బార్, కార్యదర్శి, మరే ఇతర అధికారిగా ఉన్నవారు, ఇంకా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు ద్వారా నిర్దిష్టంగా తెలియజేసిన వార్షిక ఆదాయం కన్నా ఎక్కువగా ఉన్న వారినిగానీ;

**వివరణ:** క్లాస్ (జి)కి సంబంధించినంత వరకు ఏ పేరుతో పిలిచే కార్పొరేట్, సంస్థ, ట్రస్ట్, సంఘం అయినా, లేదా వ్యక్తులతో కూడిన సంఘం అయినా, భాగస్వామ్య సంస్థ అయినా, లేదా పూర్తి యాజమాన్యం గల సంస్థ అయినా, పాక్షిక లయబిలిటీ గల భాగస్వామ్య సంస్థ అయినా (అది అప్పటికి అమలులో వున్న చట్టంప్రకారం నమోదు అయినా లేదా నమోదు కానిది అయినా) ఆ క్లాజుల్లో ఉన్న అస్తిత్వం గలవేనని ఇక్కడ స్పష్టం చేయడమైంది.

ఈ క్లాజులో చెప్పినట్టుగా ఏ వ్యక్తి అయినా 1988 నాటి అవినీతి నిరోధక, చట్టం ప్రకారం ప్రజా సేవకుడిగానే పరిగణనలోకి వస్తారు. ఈ చట్టంలోని అంశాలు ఆ రకంగాను వర్తిస్తాయి.

2) సబ్ సెక్షన్(1)లో ఏమి చెప్పినప్పటికీ రాష్ట్ర చట్టసభలో సభ్యుడు రాజ్యాంగంలోని 194వ అధికరణం క్లాజ్(2)లో పేర్కొన్న ప్రకారం చట్టసభలో గానీ, దానికి సంబంధించిన ఏ కమిటీలోగాని మాట్లాడిన, ఓటు చేసిన అంశాలపై అవినీతి ఆరోపణలు వచ్చిన లేదా తద్వారా తలెత్తిన లేదా వాటికి సంబంధించిన అంశాలపై లోకాయుక్త దర్యాప్తు చేయకూడదు.

3) సబ్‌సెక్షన్(1)లో పేర్కొన్న వ్యక్తులను మినహాయించి మరో వ్యక్తిపైన అయినా 1988 అవినీతి నిరోధక చట్టం ప్రకారం అవినీతికి దోహదం చేసినా, లంచం ఇచ్చినా లేదా లంచం తీసుకున్నా, కుట్ర చేసినా లోకాయుక్త సబ్‌సెక్షన్(1) ప్రకారం దర్యాప్తు చేయవచ్చు.

అయితే, కేంద్రప్రభుత్వానికి సేవలందిస్తున్న ఏ వ్యక్తిపైన అయినా, కేంద్రప్రభుత్వ అనుమతి లేకుండా ఈ సెక్షన్ కింద చర్య చేపట్టకూడదు.

4) ఈ చట్టంప్రకారం లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన ఏ అంశాన్ని అయినా 1952 నాటి విచారణ సంఘాల చట్టం ప్రకారం దర్యాప్తుకు పంపకూడదు.

**వివరణ :** ఈ చట్టంప్రకారం ఫిర్యాదు అంటే అది ఆ ప్రజా సేవకుడు ఆ పదవిలో ఉన్న సమయానికి లేదా ఆ హోదాలో పనిచేస్తున్న సమాయానికి మాత్రమే సంబంధించింది అని అనుమానాలు నివృత్తి కోసం ఇక్కడ స్పష్టంగా ప్రకటించడం అవుతోంది.

## 15. లోకాయుక్త దర్యాప్తు చేస్తున్న అంశాలపై ఏ కోర్టులోనైనా, ఏ కమిటీలోనైనా జరుగుతున్న విచారణ ప్రభావం ఉండకూడదు.

ఈ చట్టం అమలులోకి రాకముందు లేదా ఈ చట్టం అమల్లోకి వచ్చిన తరువాతనైనా అవినీతి నిరోధక చట్టం 1988 కింద అవినీతి ఆరోపణలకు సంబంధించిన ఏ అంశంపై ఏదైనా కోర్టు లేదా రాష్ట్ర చట్టసభ సంఘం లేదా మరి ఏ అథారిటీలోనైనా విచారణ జరుగుతున్నా లేదా విచారణ చేపట్టకపోయినా ఆ అంశం ఆ కోర్టు లేదా సంఘం లేదా అథారిటీలో కొనసాగుతుంది.

## 16. మెజారిటీ ద్వారా నిర్ణయం

ఒకవేళ సరిసంఖ్యలో వున్న సభ్యులతోకూడిన బెంచ్‌లోని సభ్యులలో ఏ విషయం పైనైనా సరిసమాన అభిప్రాయభేదం వున్నట్లయితే వారు విభేదాంశం లేదా అంశాలను తెలుపుతూ అధిపతి అభిప్రాయానికి పంపాలి; అప్పుడు అధిపతి అటువంటి అంశం లేదా అంశాలను స్వయంగా విచారించాలి లేదా లోకాయుక్తలో మిగిలిన సభ్యుడు లేదా సభ్యుల విచారణకు పంపాలి; ఆ కేసు విచారణ లోకాయుక్తల సభ్యులలోని (ముందరే విచారించిన సభ్యులతో కలిసి) మెజారిటీ ఆధారంగా, అంశం లేదా అంశాలపై నిర్ణయం జరుగుతుంది.

**17. ప్రతి జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్‌కి అంబుడ్స్‌మన్ నియామకం :-**

1) ఈ చట్టం కింద అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను విచారించడానికి లోకాయుక్త ప్రతి జిల్లాలో, మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజల ఫిర్యాదులను విచారించే వ్యవస్థ (అంబుడ్స్‌మెన్)ను నియమించవచ్చు. లోకాయుక్త సముచితం అనుకున్న రీతిలో కొన్ని రకాల అవినీతి కేసులపైన కొన్ని రకాల ప్రజా సేవకులపైన విచారణాధికారాన్ని అంబుడ్స్‌మెన్‌కు అప్పగించవచ్చు.

2) న్యాయవ్యవస్థలో లేదా ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న వారినిగానీ, పదవీ విరమణ చేసిన వారినిగానీ లేదా అవినీతి నిరోధక విధానం, ప్రజా పరిపాలన, నిఘా, విధాననిర్ణయాలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ లేదా లోకాయుక్త ఉద్దేశం ప్రకారం అంబుడ్స్‌మన్ విధులను నిర్వర్తించగలరని అనుకుంటే, వారు ఆ విధులు నిర్వర్తించడానికి ఉపకరిస్తారు అని అనుకుంటే వారిని అంబుడ్స్‌మెన్‌గా నియమించవచ్చు.

ఈ పదవుల్లో నియమించే వారు న్యాయ వ్యవస్థకు చెందిన వారైతే హైకోర్టును, ప్రభుత్వ అధికారులకు సంబంధించిన వారైతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఈ రెండింటిలో ఏది అయితే దాని ప్రకారం సంప్రదించి లోకాయుక్త ఈ నియామకాలు చేపట్టవచ్చు.

## అధ్యాయం VII
## దర్యాప్తు ప్రక్రియ

**18. ఫిర్యాదులు, దర్యాప్తుకు సంబంధించిన అంశాలు :-**

1) లోకాయుక్త తనంతట తానుగానీ లేదా ఫిర్యాదు అందినప్పుడు గానీ మొట్టమొదట ఈ విషయంలో ముందుకెళ్ళాలా లేదా అని నిర్ణయించుకోవాలి. ఒకవేళ ముందుకెళ్ళాలని నిర్ణయించుకుంటే తాను సముచితం అనుకున్న పద్ధతిలో దర్యాప్తుకు ఆదేశించాలి;

లోకాయుక్తకు అందే ఫిర్యాదులను అవినీతికి సంబంధించిన ఆరోపణలను అవినీతి ఏ స్థాయిలోనిది అన్న అంశంపై ఆధారపడి ఆర్థిక ప్రమాణాల ప్రకారం లేదా పరిపాలనలో సంస్థకు ఉండే స్థాయినిబట్టి సంస్థ ప్రమాణాల ఉపకారం లేదా ఆ ఆరోపణల ప్రభావం పౌరుల మీద ఏ మేరకు ఉంటుందన్న అంశంపై ఆధారపడి సామాజిక ప్రమాణాల ప్రకారం లేదా ప్రజా ప్రయోజనాల ప్రకారం లేదా వీటన్నింటినీ

కలిపిగానీ ప్రమాణాలను నిర్ణయించి దర్యాప్తుకు ప్రాధాన్యతను నిర్ణయించవచ్చు. అయితే లోకాయుక్త ఇలా ప్రాధాన్యాలను నిర్ణయించుకోవడానికి విచక్షణాధికారం ఉపయోగించుకున్నప్పుడు ఆ కారణాలు ఏమిటో లిఖిత పూర్వకంగా నమోదు చేయాలి.

2) ఒక ఫిర్యాదుపై దర్యాప్తు చేయాలని లోకాయుక్త నిర్ణయించుకున్నప్పుడు వీలైనంత త్వరగా దర్యాప్తు ప్రారంభించి దర్యాప్తుకు ఉత్తర్వు జారీ అయిన తేదీ నుంచి ఆరు నెలల లోగా దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అవినీతి నిరోధక, శాఖను ఆదేశించాలి;

ఈ గడువును లోకాయుక్త ఒక్కొక్క పర్యాయం ఆరు నెలలకు మించకుండా పొడిగించవచ్చు. అలా పొడిగించడానికి గల కారణాలను లిఖితపూర్వకంగా నమోదు చేయాలి.

3) 1973 నాటి క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌లోని 173వ సెక్షన్‌లో ఏమి చెప్పనప్పటికీ లోకాయుక్త తనకు పంపించిన కేసులు దర్యాప్తు చేసి లోకాయుక్తకు అవినీతికి నిరోధక శాఖ నివేదిక సమర్పించాలి.

4) సబ్ సెక్షన్ (2) ప్రకారం అవినీతి నిరోధక శాఖ నుంచి అందిన ప్రతి నివేదికను లోకాయుక్త పరిశీలించి ఈ కింది అంశాలను నిర్ణయించాలి.

ఎ) ప్రజా సేవకుడిపై ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలా లేదా ఆ కేసును మూసివేయాలా;

బి) సంబంధిత ప్రజా సేవకుడి మీద చట్టబద్ధ అధికారి ద్వారా శాఖపరమైన చర్యలు ప్రారంభించడం లేదా సముచితమైన మరే చర్య అయినా తీసుకోవడం.

5) సబ్‌సెక్షన్(4) కింద లోకాయుక్త ఛార్జిషీట్ దాఖలు చేయాలని నిర్ణయించుకుంటే ఈ కింది ఆదేశాలు జారీ చేయాలి;

ఎ) అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేసిన కేసులకు సంబంధించి ప్రత్యేక కోర్టులో ప్రాసిక్యూషన్ ప్రారంభించమని తన ప్రాసిక్యూషన్ విభాగాన్ని ఆదేశించడం; లేదా

బి) లోకాయుక్త ఆదేశం ప్రకారం మరే ఇతర సంస్థ దర్యాప్తు చేసిన ఆ సంస్థను ప్రాసిక్యూషన్ అనుమతి సంపాదించాలనికోరడం, ప్రత్యేక కోర్టులో ప్రాసిక్యూషన్ ప్రారంభించడం. ఆ క్లాజు ప్రకారం రూపొందించిన చార్జిషీట్ ప్రతిని పర్యవేక్షణ కోసం లోకాయుక్తకు సమర్పించడం.

6) దర్యాప్తు జరుగుతున్న సమయంలోగానీ, లేదా దర్యాప్తులో గానీ దర్యాప్తుకు సంబంధించిన పత్రాలను సురక్షితంగా ఉంచడం కోసం సముచితమైన ఉత్తర్వులు జారీ చేయడం.

7) ప్రతి కేసులోనూ ఫిర్యాదు అందిన తేదీని, దర్యాప్తు ప్రారంభించిన, దర్యాప్తు పూర్తి అయిన తేదీని, ప్రాసిక్యూషన్ ప్రారంభించిన తేదీని, తన ఎదుట పరిశీలనలో ఉన్న ఫిర్యాదులకు సంబంధించిన సమాచారాన్ని, లేదా తాను తిరస్కరించిన ఫిర్యాదలు వివరాలను ఎప్పటికప్పుడే అంటే మూడు నెలల వ్యవధి మించకుండా, నింబంధనలలో నిర్దేశించిన ప్రకారం లోకాయుక్త వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

8) దర్యాప్తుకు అవసరమైన, లేదా ప్రత్యేక కోర్టులో కేసు నడపడానికి అవసరమైన అసలు రికార్డులను, సాక్ష్యాలను లోకాయుక్త తన దగ్గర ఉంచుకోవచ్చు.

9) ఈ చట్టంప్రకారం దర్యాప్తు పద్ధతిని, దర్యాప్తు కొనసాగించే ప్రక్రియకు సంబంధించిన అంశాలు (ప్రజా సేవకుడికి అందజేసే పత్రాలు, ఇతర సమాచారం) మరో రకంగా చెబితే తప్ప నిబంధనలలో నిర్దిష్టంగా చెప్పిన పద్ధతి ప్రకారం ఉండాలి.

**19. ప్రతికూల ప్రభావానికి గురయ్యే వ్యక్తుల వాదన వినాలి :-**

ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో లోకాయుక్త కనుక :-

ఎ) ఫిర్యాదుకు గురైన వ్యక్తి కాకుండా మరో వ్యక్తి మీద విచారణ అవసరం అని భావిస్తే ; లేదా

బి) దర్యాప్తు వల్ల ఫిర్యాదు ఉన్న వ్యక్తి కాకుండా మరే వ్యక్తిపైన అయినా ప్రతికూల ప్రభావం ఉంటుందని భావిస్తే,

ఆ దర్యాప్తులో తన వాదన వినిపించడానికి, తన తరఫున సాక్ష్యం అందించడానికి, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఆ వ్యక్తికి తన వాదనలు వినిపించే అవకాశం లోకాయుక్త కల్పించాలి.

**20. లోకాయుక్త ఏ ప్రజా సేవకుడి నుంచి అయినా, మరెవరి నుంచి అయినా సమాచారం మొదలైనవి కోరవచ్చు.**

ఈ చట్టంలో ఉన్న అంశాలకు అనుగుణంగా దర్యాప్తు కోసం లోకాయుక్త గానీ, అవినీతి నిరోధక శాఖ గానీ, ఏది అయితే అది ఏ ప్రజా సేవకుడు లేదా మరే ఇతర వ్యక్తి అయినా ఆ దర్యాప్తుకు సంబంధించిన సమాచారం లేదా సంబంధిత పత్రాలు అందజేయగలరు అని భావిస్తే ఆ సమాచారాన్ని, పత్రాలను సమర్పించమని కోరవచ్చు.

**21. కొన్ని సందర్భాలలో లోకాయుక్త దర్యాప్తు చేయడానికి, ప్రాసిక్యూట్ చేయడానికి ముందుగా అనుమతి అవసరం లేకపోవడం.**

1) లోకాయుక్త దర్యాప్తు చేయడానికి లేదా కేసులను ఒక సంస్థ చేత 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 197వ సెక్షన్ కింద, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని 19వ సెక్షన్ ప్రకారం, వీటిలో ఏది అయితే అది అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేయడానికి గానీ, లేదా చార్జిషీట్ దాకలు చేయడానికి గానీ, ఏ ప్రజా సేవకుని మీద వచ్చిన ఫిర్యాదును ఈ దర్యాప్తు చేసిన తర్వాత ఆ కేసును మూసివేయడానికిగానీ, ప్రత్యేక కోర్టులో ఈ చట్టం ప్రకారం లోకాయుక్త తనంతటతాను చర్య తీసుకోవడానికి గానీ ఏ అధికారి నుంచి గానీ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు.

2) దర్యాప్తు పూర్తి అయిన తర్వాత లోకాయుక్త గానీ, లోకాయుక్త ఆదేశం మేరకు ఏ అధికారి గానీ చార్జిషీట్ దాఖలు చేస్తే 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 197వ సెక్షన్‌లోగానీ 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని 19వ సెక్షన్‌లోగానీ ఏమి చెప్పినప్పటికీ ప్రత్యేక కోర్టు ఏ ప్రజా సేవకుడు పాల్పడిన నేరాన్ని అయినా పరిగణనలోకి తీసుకోవచ్చు.

3) రాజ్యాంగంలోని అంశాలకు అనుగుణంగా అధికార పదవుల్లో ఉన్న వారికి, ఆ పదవుల్లో ఉన్న వారిని తొలగించడానికి రాజ్యాంగంలో నిర్దిష్ట ప్రక్రియను నిర్దేశించి ఉంటే సబ్‌సెక్షన్ (1), (2)లో చెప్పిన అంశాలు వర్తించవు.

4) సబ్ సెక్షన్ (1), (2), (3)లో ఉన్న అంశాలకు రాజ్యాంగంలోని 311వ అధికరణంలోనూ, 320 వ అధికరణంలోని క్లాజు (3)లోని సబ్‌క్లాజ్ (సి)లో చెప్పిన సాధారణ విషయాలతో సంబంధం లేదు.

**22. ప్రజా సేవకులు ముఖ్యమంత్రి, మంత్రులు, చట్టసభల సభ్యులు అయితే వారికి వ్యతిరేకంగా దర్యాప్తుపై చర్య :-**

సెక్షన్ 14లోని క్లాజు(ఎ)లోని సబ్‌సెక్షన్(1)లోని క్లాజు (ఎ) లేదా (బి) లేదా (సి) కింద ప్రజాసేవకులుగా పరిగణనలోకి వచ్చే వారు ఎవరైనా 1988నాటి అవినీతి నిరోధక చట్టం కింద అపరాధం చేసినట్టు దర్యాప్తు తర్వాత రుజువు అయితే ప్రత్యేక కోర్టులో లోకాయుక్త కేసు నమోదు చేసి ఆ నివేదిక ప్రతితో పాటు దర్యాప్తులో తేలిన అంశాలను చట్టబద్ధమైన అధికారికి పంపించవచ్చు.

**23. ముఖ్యమంత్రి, మంత్రులు, చట్టసభల సభ్యులు కాని ప్రజా సేవకుల దర్యాప్తుపై చర్య :-**

1) సెక్షన్ 14లోని సబ్‌సెక్షన్(1)లోని క్లాజు (డి) లేదా క్లాజు (జి) కింద ప్రజా సేవకులుగా పరిగణనలోకి వచ్చే వారు 1988 అవినీతి నిరోధక చట్టం ప్రకారం అపరాధానికి పాల్పడ్డట్టు విచారణలో కాని, దర్యాప్తులో గాని తేలితే లోకాయుక్త దర్యాప్తులో అపరాధం జరిగినట్టు తేలితే లోకాయుక్త...

ఎ) ప్రత్యేక కోర్టులో కేసు దాఖలు చేసి నివేదిక ప్రతిని, దర్యాప్తులో తేలిన అంశాలను చట్టబద్ధమైన అధికారికి పంపించవచ్చు.

బి) ఆ ప్రజా సేవకుడికి వర్తించే క్రమశిక్షణా చర్యల ప్రక్రియకు అనుగుణంగా క్రమశిక్షణా చర్య తీసుకోవాలి. చట్టబద్ధమైన అధికారికి సిఫారసు చేయవచ్చు.

సి) నివేదిక ప్రతిని ఆ ప్రజా సేవకుడికి లేదా ఆయన ప్రతినిధికి అందజేయవచ్చు.

డి) ఒక ప్రజా సేవకుడిపై ఉన్న సాక్ష్యాధారాలనుబట్టి అపరాధం చేసినట్టు, దుర్వర్తనకు పాల్పడినట్టు లేదా ఉద్దేశపూర్వకంగా విధి నిర్వర్తించనట్టు లేదా ఒక అపరాధాన్ని, దుర్వర్తనను నిరోధించడంలో అసమర్థంగా వ్యవహరించవచ్చు. సంతృప్తి చెందితే ఆ ప్రజాసేవకుడికి బర్తరఫ్ చేయడం, తొలగించడం లేదా హోదా తగ్గించడం వంటి శిక్షలు అమలు చేయాలని చట్టబద్ధమైన అధికారికి/నియమించే అధికారికి సిఫారసు చేయవచ్చు.

అయితే రాజ్యాంగంలోని 311(2) అధికరణ ప్రకారం ఆ ప్రజా సేవకుడికి తన వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండా ఈ సిఫార్సులు ఏవీ చేయకూడదు,

లోకాయుక్త సిఫారసులను నియామక అధికారి అమలు చేసితీరాలి. మరే విచారణ లేకుండా లోకాయుక్త సిఫారసులను అమలు చేయాలి.

2) చట్టబద్ధమైన అధికారి సబ్ సెక్షన్(1)లోని క్లాజు (2)కి అనుగుణంగా చేసిన సిఫారసులు అందిన తర్వాత 30 రోజుల లోగా అపరాధం చేసిన 1988 నాటి అవినీతి నిరోధక చట్టం కింద పొరపాటు చేసిన ఆరోపణ ఉన్న ఆ ప్రజా సేవకుడిపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించాలి. అలాగే ఆ నివేదికపై తన అభిప్రాయాలని, తీసుకున్న చర్యను, తీసుకోవాలనుకుంటున్న క్రమశిక్షణా చర్య గురించి లోకాయుక్తకు సాధారణంగా ఆరు నెలలలోగా తెలియజేయాలి.

# అధ్యాయం VIII
## లోకాయుక్త అధికారులు

**24. సోదా, స్వాధీనం :-**

(1) ఈ చట్టం ప్రకారం ఏ పత్రమైనా ఉపయుక్తమైందనీ, దర్యాప్తుకుతోడ్పడుతుందని లోకాయుక్త విశ్వసించడానికి కారణం కంటే, ఆ పత్రాలను రహస్యంగా ఏ చోట అయినా దాచారని భావిస్తే దర్యాప్తు బాధ్యతలను అప్పగించిన సంస్థ ఆ పత్రాల కోసం సోదా చేయడానికి, స్వాధీనం చేసుకోవడానికి అధికారం ఇవ్వవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం స్వాధీనం చేసుకున్న పత్రం ఈ చట్టం ప్రకారం దర్యాప్తుకు ఉపకరిస్తుందనిగానీ, ఆ పత్రాన్ని తన అధీనంలో ఉంచుకోవడం అవసరం అని కానీ భావిస్తే ఆ పత్రాన్ని తన అధీనంలో ఉంచుకోవడానికి, ఏ అధీకృత అధికారి అధీనంలోనైనా ఉంచుకోవడానికి కానీ, దర్యాప్తు పూర్తి అయ్యేదాకా తన అధీనంలో ఉంచుకోవచ్చు లేదా అధీకృత అధికారి అధీనంలో ఉంచుకోవాలని ఆదేశించవచ్చు.

ఏ పత్రాన్ని అయినా తిప్పి పంపవలసి వస్తే లోకాయుక్త ఆ పత్రాలను ధ్రువీకరించిన తర్వాత తిప్పి పంపవచ్చు లేదా తిప్పిపంపమని అధీకృత అధికారిని ఆదేశించవచ్చు.

**25. కొన్ని కేసులలో లోకాయుక్తకు సివిల్‌కోర్టు అధికారాలు :-**

(1) ఈ సెక్షన్‌కు లోబడి 1908 నాటి సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ఈ కింది అంశాలలో ఒక వ్యాజ్యాంలో వివరణ కొనసాగిస్తున్నప్పుడు అవినీతి నిరోధక శాఖకు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి. అవి :-

(i) ఏ వ్యక్తిని అయినా పిలిపించడం, ఆ వ్యక్తి హాజరయ్యేట్టు చూసి ప్రమాణం చేయించి విచారించడం;

(ii) ఏ పత్రాన్ని అయినా కనిపెట్టి సమర్పించడం;

(iii) ప్రమాణ పత్రాలపై సాక్ష్యం తీసుకోవడం;

(iv) ఏ కోర్టు నుంచి అయినా లేదా కార్యాలయం నుంచి అయినా ప్రభుత్వ రికార్డులను తెప్పించడం;

(v) సాక్షులను లేదా పత్రాలను పరిక్షించడానికి ఆజ్ఞలు ఇవ్వడం;
సాక్షి లోకాయుక్త ఎదుట హాజరు కాలేను అనుకున్నప్పుడే ఇలాంటి ఆజ్ఞలు జారీ చేయాలి.

(vi) నిర్దేశించే ఇతర ఏ అంశాలైనా (2) లోకాయుక్త సమక్షంలో జరిగే ఏ ప్రక్రియను అయినా భారత శిక్షా స్మృతిలోని 193వ సెక్షన్ ప్రకారం న్యాయ ప్రక్రియ కిందే పరిగణించాలి.

(2) లోకాయుక్త సమక్షంలో జరిగే ఏ ప్రక్రియను అయినా భారత శిక్షా స్మృతిలోని 193వ సెక్షన్ ప్రకారం న్యాయప్రక్రియ కిందే పరిగణించాలి.

**26. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సేవలు ఉపయోగించుకోవడంలో లోకాయుక్త అధికారం**

(1) దర్యాప్తు చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వంలోని ఏ అధికారి లేదా వ్యవస్థ లేదా దర్యాప్తు సంస్థ సేవలనైనా లోకాయుక్త ఉపయోగించుకోవచ్చు.

(2) దర్యాప్తుకోసం లేదా అలాంటి విచారణలో దర్యాప్తు చేయడానికి ఏ అధికారిని అయినా, సంస్థను, వ్యవస్థను అయినా సబ్ సెక్షన్ (1) కింద వినియోగించుకుంటే ఆ అధికారి, సంస్థ, వ్యవస్థ లోకాయుక్త నిర్దేశం, నియంత్రణలో ఉండాలి;

(ఎ) ఏ వ్యక్తిని అయినా పిలిపించడం, ఆ వ్యక్తి హాజరయ్యేట్టు చూసి విచారించడం,

(బి) ఏ పత్రాన్ని అయినా కనిపెట్టి సమర్పించడం,

(సి) ఏ కార్యాలయం నుంచి అయినా ప్రభుత్వ రికార్డులను తెప్పించడం.

(3) సబ్ సెక్షన్ (2) ప్రకారం వినియోగించుకునే అధికారి లేదా సంస్థ లేదా వ్యవస్థ విచారించాలి లేదా దర్యాప్తుకు సంబంధించిన ఏ అంశాన్ని అయినా దర్యాప్తు చేసి దానికి సంబంధించి ఈ విషయంలో నిర్దేశించిన గడువు ప్రకారం నివేదిక అందజేయాలి.

**27. ఆస్తులు తాత్కాలిక జప్తు :-**

(1) లోకాయుక్తగానీ, ఆ వ్యవస్థ అధికారం ఇచ్చిన దర్యాప్తు అధికారిగానీ తన దగ్గరున్న సమాచారం ఆధారంగా ఈ కిందివి కలిగి ఉన్నట్టు సహేతుకమైన కారణాలు ఉన్నాయని భావిస్తే లిఖితరూపంగా ఆ కారణాలను నమోదు చేసి....

(ఎ) ఏ వ్యక్తి దగ్గర అయినా అవినీతి సొమ్ము ఉంటే;

(బి) ఆ వ్యక్తి అవినీతికి సంబంధించిన అపరాధానికి పాల్పడినట్టయితే;

(సి) అపరాధానికి సంబంధించిన సొత్తును దాచిపెడతారని, బదిలీ చేస్తారనీ లేదా అలాంటి అపరాధ పద్ధతిలో సంపాదించిన సొమ్మును స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను వమ్ము చేస్తారని భావిస్తే లిఖిత రూపంలో ఉత్తర్వులు జారీ చేసి ఆ ఆస్తిని ఆ ఆదేశాలు జారీ అయిన 90 రోజులకు మించకుండా 1961నాటి ఆదాయపు పన్ను చట్టంలోని రెండవ షెడ్యూలు ప్రకారం తాత్కాలికంగా జప్తు చేయవచ్చు. ఆ షెడ్యూలులోని నిబంధన (1)లోని ఉప నిబంధన (ఇ) ప్రకారం లోకాయుక్తను అధికారిగా పరిగణించాలి.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం జప్తు చేసిన వెంటనే లోకాయుక్త తన ఉత్తర్వు ప్రతిని, ఆ సబ్ సెక్షన్‌లో పేర్కొన్న తన దగ్గర ఉన్న సమాచారాన్ని సీల్డ్ కవర్‌లో నిర్దిష్ట పద్ధతి ప్రకారం ప్రత్యేక కోర్టుకు పంపించాలి. ఆ కోర్టు ఆ జప్తు ఉత్తర్వును, సమాచారాన్ని న్యాయస్థానం అవసరం అనుకున్నన్ని రోజులు ఉంచుకోవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) ప్రకారం జారీ చేసిన ఆ ఉత్తర్వు ఆ సబ్ సెక్షన్‌లో నిర్దేసించిన గడువు ముగిసిన వెంటనే పూర్తవుతుంది. లేదా ప్రత్యేక కోర్టు సబ్‌సెక్షన్ (2) కింద ఆదేశించిన కాలావ్యవధి ప్రకారం పూర్తవుతుంది.

(4) ఈ సెక్షన్‌లో ఉన్న ఏ అంశమూ సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ (2) ప్రకారం జప్తు చేసిన స్థిరాస్తిని ఆ ఆస్తిని అనుభవించాలన్న ఆకాంక్ష ఉన్న వ్యక్తిని దాన్ని అనుభవించడానికి ఆటంకం కాదు.

**వివరణ :-** ఈ సబ్ సెక్షన్ ప్రకారం స్థిరాస్తికి సంబంధించి "ఆసక్తి ఉన్న వ్యక్తి" అంటే ఆ ఆస్తి తనది అని చెప్పేవారు లేదా ఆ ఆస్తిలో హక్కు కోరేవారు.

**28. ఆస్తులు జప్తు ధ్రువీకరణ : -**

(1) సెక్షన్ 27లోని సబ్‌సెక్షన్ (1) ప్రకారం లోకాయుక్త ఏ ఆస్తి పైనైనా తాత్కాలికంగా జప్తు చేసినప్పుడు, అలా జప్తు చేసిన 30 రోజుల్లోగా ఆ ఆస్తి జప్తు చేయడానికి గల కారణాలను తెలియజేస్తూ ప్రత్యేక కోర్టు ఎదుట

దరఖాస్తు సమర్పించాలనీ, ప్రత్యేక కోర్టులో ఆ ప్రజా సేవకుడికి వ్యతిరేకంగా మొత్తం కార్యకలాపాలు ముగిసే దాకా ఆ జప్తును ధ్రువీకరించాలని కోరాలని ఆదేశించాలి.

(2) తాత్కాలికంగా జప్తు చేసిన ఆస్తి అవినీతి పద్ధతిల్లో సంపాదించిందని గనక భావిస్తే ప్రత్యేక కోర్టు ఆ ప్రజాసేవకుడి మీద కార్యకలాపాలు ముగిసే దాకా జప్తు చేస్తున్నట్టు ధ్రువీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.

(3) ప్రజా సేవకుడి మీద వచ్చిన ఆరోపణలనుంచి ఆ వ్యక్తి ఆ తర్వాత విముక్తుడు అయితే ప్రత్యేక కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఆ ఆస్తిని, జప్తులో ఉన్న సమయంలో ఆ ఆస్తి మీద సమకూరిన ప్రయోజనాలతో పాటు ఆ ప్రజాసేవకుడికి అప్పగించాలి.

(4) ప్రజాసేవకుడు కనక ఆ తర్వాత అవినీతికి పాల్పడ్డట్టు నిర్ధారణ అయితే 1988 అవినీతి నిరోధక చట్టం కింద అపరాధం ద్వారా సమకూరిన మొత్తం ఆస్తులు జప్తుచేయాలి. అవి ఆ ఆస్తులపై ఉన్న అప్పులు, బాంకు లేదా ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలను మినహాయించి మిగతా ఆదాయం లేదా అద్దెకు, కౌలుకు ఇవ్వడం వల్ల సమకూరే రాబడి అంతా రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉంటుంది.

**విస్తరణ:–** ఈ సబ్ సెక్షన్ మేరకు 'బాంకు','రుణం', 'ఆర్థిక సంస్థ' అన్న మాటలకు 1993 నాటి బాంకులకు, ఆర్థిక సంస్థలకు రావాల్సిన రుణాలు రాబట్టుకునే చట్టంలోని సెక్షన్ 2లోని క్లాజులు (డి), (జి), (హెచ్)కు ఉన్న అర్థాలే వర్తిస్తాయి.

**29. అవినీతి పద్ధతుల ద్వారా సమకూరిన, సంపాదించిన ఆస్తులను, మొత్తాలను, స్వీకరించిన మొత్తాలను, పొందిన ప్రయోజనాలను కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్వాధీనం చేసుకోవడం :–**

(1) సెక్షన్ 27, 28లలోని నిబంధనలకు ప్రతికూలం కాకుండా – ప్రాథమిక ఆధారాలబట్టి స్పెషల్ కోర్టు ఒకవేళ, ప్రజాసేవకుడు అవినీతి పద్ధతుల ద్వారా ఆస్తులు, మొత్తాలు, స్వీకరించిన మొత్తాలు, ప్రయోజనాలను పొందాడని భావిస్తే, ఆ ప్రజాసేవకుడి నిర్దోషిత్వం నిర్ధారణ జరిగేంతవరకు వాటిని స్వాధీనం చేసుకోవడానికి ఆదేశించవచ్చు.

(2) ఒకవేళ సబ్–సెక్షన్(1) ద్వారా ఆస్తుల స్వాధీనం కోసం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు సవరించినా, కొట్టివేసినా లేదా ఆ ప్రజాసేవకుడు నిర్దోషి అని స్పెషల్‌కోర్టు నిర్ధారించినా, సబ్–సెక్షన్(1) ద్వారా స్వాధీనం

చేసిన ఆస్తులను, మొత్తాలను, స్వీకరించిన మొత్తాలను, పొందిన ప్రయోజనాలను ప్రజాసేవకుడికి తిరిగి ఇవ్వాలి. ఏ కారణంచేతనైనా వాటిని తిరిగి ఇవ్వలేకపోతే, స్వాధీనం చేసుకున్న నగదుతో కలిపి వాటి మొత్తం ధరను, స్వాధీనపు ఉత్తర్వు జారీ చేసిన తేదీ నుండి ఏటా ఐదుశాతం చొప్పున వడ్డీతో కలిపి, ఆ ప్రజాసేవకుడికి ఇవ్వాలి.

**30. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాసేవకుడిని బదిలీ లేదా సస్పెండ్ చేయడానికి లోకాయుక్తకు అధికారం :-**

(1) లోకాయుక్త అవినీతి ఆరోపణల మీద దర్యాప్తు చేస్తున్నప్పుడు ప్రాథమికంగా అందిన సాక్ష్యాల ఆధారంగా ఈ కింది అంశాలు ఉన్నాయని భావిస్తే-

(ఎ) సెక్షన్ 14లోని సబ్ సెక్షన్ (1) లోని క్లాజు (ఇ) లేదా క్లాజు (ఎఫ్)లో ప్రస్తావించిన ప్రజా సేవకుడు దర్యాప్తు చేస్తున్న సందర్భంలో దర్యాప్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాడని భావించినప్పుడు, లేదా

(బి) క్లాజు (ఎ)లో పేర్కొన్న ప్రజా సేవకుడు ఏ విధంగానైనా సాక్ష్యాలను నాశనం చేయవచ్చుననీ లేదా మార్చవచ్చునని లేదా సాక్షులు ప్రభావితం చేయవచ్చునని భావించినప్పుడు, ఆ ప్రజాసేవకుడిని ఆయన నిర్వహిస్తున్న పదవినుంచి ఉత్తర్వులో పేర్కొన్నంత కాలం బదిలీ చేయాలనీ, లేదా సస్పెండ్ చేయాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చు.

(2) పరిపాలనా సంబంధమైన కారణాల రీత్యా ఆ సిఫారసును అమలు చేయడం సాధ్యం కానప్పుడు ఆ కారణాలను లిఖిత పూర్వకంగా నమోదు చేసినప్పుడు మినహా సాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్ సెక్షన్(1) కింద లోకాయుక్త చేసిన సిఫారసులను అమలు చేయాలి.

**31. దర్యాప్తు సమయంలో రికార్డులను ధ్వంసం చేయకుండా నిరోధించాలని ఆదేశాలు జారీ చేయడానికి లోకాయుక్తకు అధికారం**

ఈ చట్టం ప్రకారం తన విధుల నిర్వహణలో భాగంగా ప్రజా సేవకుడికి పత్రాలు లేదా రికార్డులు సిద్ధం చేయాలని లేదా కస్టడీలో ఉంచాలని సముచితమైన నిర్దేశాలు ఇవ్వవచ్చు-

(ఎ) అలాంటి పత్రం లేదా రికార్డును ధ్వంసం కాకుండా లేదా నష్టం కలగకుండా రక్షించాలనీ, లేదా

(బి) ప్రజా సేవకుడు ఆ పత్రంలో లేదా రికార్డులో మార్పులు చేయకుండా లేదా రహస్యంగా దాచిఉంచకుండా నిరోంచడానికీ, లేదా

(సి) ప్రజాసేవకుడు అవినీతి పద్ధతుల్లో సమకూర్చుకున్న మొత్తాలను బదిలీ చేయకుండా లేదా అన్యాక్రాంతం చేయకుండా నిరోధించాలని ఆదేశాలు జారీ చేయవచ్చు.

**32. అధికారం అప్పగించే అధికారం**

లోకాయుక్త సాధారణ లేక నిర్దిష్టమైన లిఖిత పూర్వక ఆదేశాల ప్రకారం, ఆ ఆదేశాలలో పేర్కొన్న పరిస్థితులకు, పరిమితులకు లోబడి ఏ పరిపాలనా సంబంధ అధికారాన్ని గానీ, లేదా ఆర్థిక అధికారాన్ని గాని తన సభ్యులకు లేదా అధికారులకు లేదా సిబ్బందికి ఆదేశంలో పేర్కొన్న విధంగా వినియోగించే లేదా నిర్వర్తించే అధికారం అప్పగించవచ్చు.

**33. ఫిర్యాదులను ప్రోత్సహించడానికి బహుమతుల ఏర్పాటుకు అధికారం**

అవినీతి చర్యలకు, సాక్ష్యాలకు సంబంధించి ప్రభుత్వంలో ఉన్నవారు, వెలుపల ఉన్న వారు ఫిర్యాదులు చేయడాన్ని ప్రోత్సహించడానికి తగిన బహుమతులు ప్రకటించే పథకాన్ని రూపొందించడానికి లోకాయుక్తకు అధికారం ఉంటుంది.

## అధ్యాయం IX
## ప్రత్యేక కోర్టులు

**34. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోర్టులను వియోగించాలి :-**

(1) 1998 నాటి అవినీతి నిరోధక చట్టం కిందగానీ లేదా ఈ చట్టం కిందగాని కేసులపై విచారణ జరిపి నిర్ధారించడానికి లోకాయుక్త సిఫారసు మేరకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) కింద ఏర్పాటు చేసే ప్రత్యేక కోర్టు కోర్టులో కేసు నమోదు చేసిన తేదీ నుంచి ఏడాదిలోగా ప్రతి కేసు విచారణను పూర్తి చేయాలి.

ఒక వేళ ఏడాదిలోగా కేసుల విచారణ పూర్తి చేయలేకపోతే ప్రత్యేక కోర్టు విచారణ పూర్తికాకపోవడానికి కారణాలను లిఖిత పూర్వకంగా నమోదు చేసి మరో మూడు నెలల కాలం మించకుండా లేదా ఒక్కొక్క విడత మూడు నెలల కాలం మించకుండా పొడిగించే గడువు ప్రకారం, ప్రతి మూడు నెలల గడువు తర్వాత కూడా విచారణ

పూర్తి కాకపోవడానికి కారణాలను లిఖిత పూర్వకంగా నమోదు చేసి మొత్తం మీద రెండేళ్ల వ్యవధి దాటకుండా విచారణ పూర్తి చేయాలి.

**35. కొన్ని సందర్భాలలో సంబంధింత రాష్ట్రాలకు అభ్యర్థన లేఖ :-**

(1) ఈ చట్టంలోగానీ, 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో గానీ ఏమి చెప్పినప్పటికీ ఒక అపరాధంపై దర్యాప్తు సందర్భంలోగానీ లేదా ఈ చట్టం ప్రకారం కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పుడుగానీ దీనికి సంబంధించిన సాక్ష్యం సంబంధిత రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అందుబాటులో ఉందని లోకాయుక్త అధికారి భావిస్తే, ఈ విషయంలో ఆ అధీకృత అధికారి ప్రత్యేక కోర్టుకు దరఖాస్తు చేసుకుంటే అపరాధం విషయంలోగానీ, ఈ చట్టం ప్రకారం కార్యకలాపాల నిర్వహణకుగానీ అలాంటి సాక్ష్యం గానీ అవసరమని ప్రత్యేక కోర్టు సంతృప్తి చెందితే ప్రత్యేక కోర్టు సంబంధింత రాష్ట్రానికి లేదా ఆ రాష్ట్రంలోని చట్ట బద్ధమైన అధికారికి గానీ ఈ కింది విషయాలకు సంబంధించి అభ్యర్థన లేఖ జారీ చేయవచ్చు-

(i) కేసు వాస్తవాలను, పరిస్థితులను పరిశీలనకు;

(ii) ఆ అభ్యర్థన లేఖపై ప్రత్యేక కోర్టు లేఖలూ నిర్దేశించిన లేఖలోని అంశాలపై చర్యతీసుకోవడానికి;

(iii) అభ్యర్థన లేఖ అందజేసిన ప్రత్యేక కోర్టుకు సేకరించిన సాక్ష్యాలను పంపించమని కోరడానికి.

(2) ఈ అభ్యర్థన లేఖను సముచిత ప్రభుత్వం నిర్దేశించిన పద్ధతిలో పంపించాలి.

(3) సబ్ సెక్షన్ (1) కింద నమోదు చేసిన వాంగ్మూలం లేదా పత్రం లేదా సేకరించిన వస్తువు ఏదైనా దర్యాప్తు సందర్భంగా సేకరించిన సాక్ష్యం కింద పరిగణించాలి.

## అధ్యాయం X

## లోకాయుక్త అధిపతి, సభ్యులు, అధికారులపై ఫిర్యాదులు

**36. లోకాయుక్త అధిపతి, సభ్యుల తొలగింపు, సస్పెన్షన్**

(1) అధిపతిపై గానీ, ఏ సభ్యుడిపైనగానీ వచ్చిన ఫిర్యాదులను లోకాయుక్త విచారించకూడదు.

(2) సభసెక్షన్(4)లోని అంశాలకు లోబడి ఈ కింది వారు సుప్రీంకోర్టుకు నివేదించిన తర్వాత దుష్ప్రవర్తనకు పాల్పడిన అధిపతిని, లేదా ఏ సభ్యుడినైనా గవర్నర్ ఆ పదవి నుంచి ఉత్తర్వు దారా తొలగించవచ్చు.

(i) గవర్నర్ నివేదన; లేదా

(ii) కనీసం వంద మంచి చట్టసభ సభ్యులు సంతకం చేసిన పిటిషన్ ఆధారంగా గవర్నర్ నివేదన; లేదా

(iii) భారతపౌరుడు పిటిషన్ సమర్పించినప్పుడు ఆ ఫిర్యాదును నివేదించవచ్చునని గవర్నర్ సంతృప్తి పడినప్పుడు గవర్నర్ నివేదన

ఈ విషయంలో నిర్దిష్ట విధానం ప్రకారం విచారణ చేసి, అధిపతి లేదా సభ్యుడు, ఎవరైతే వారిని ఆ కారణాలచేత తొలగించాలని అనుకున్నప్పుడు.

(3) సబ్ సెక్షన్ (2) ప్రకారం సుప్రీంకోర్టుకు నివేదించిన తర్వాత గవర్నర్ అధిపతిని,లేదా ఏ సభ్యుడిపైనా సుప్రీం కోర్టుకు చేసిన అభ్యర్థనపై సుప్రీంకోర్టు వివేదిక వచ్చేటంత వరకు గవర్నర్ సస్పెండ్ చేయవచ్చు.

(4) సబ్ సెక్షన్ (2)లో ఏమి చెప్పినప్పటికీ ఈ కింది కారణాలు ఉన్నప్పుడు గవర్నర్ ఉత్తర్వు ద్వారా అధిపతిని, ఏ సభ్యుడిని అయినా ఆ అధిపతి లేదా సభ్యుడు, ఎవరైతే వారు :-

(ఎ) దివాలాకోరు అని నిర్ణయించినప్పుడు; లేదా

(బి) పదవిలో ఉన్నంత కాలం తన అధికార విధులకు వెలుపల రాబడి ఉండే ఉద్యోగంలో ఉన్నారనుకున్నప్పుడు; లేదా

(సి) శారీరకంగా గానీ, మానసికంగా గానీ ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడని గవర్నర్ భావించినప్పుడు.

(5) అధిపతిగానీ, ఏ సభ్యుడైనా గానీ ఒక ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీలోని ఇతర సభ్యులతో సమానమైన రీతిలో కాకుండా ఎలాంటి ప్రయోజనం పొందుతున్నా లేదా తద్వారా పారితోషికం పొందుతున్నప్పుడు గానీ, కేంద్ర ప్రభుత్వంగానీ, లేదా కేంద్ర ప్రభుత్వం తరపున గానీ లేదా రాష్ట్ర ప్రభుత్వం తరపున గానీ ఏ రకమైన కాంట్రాక్టులో గానీ, ఒప్పందంలో గానీ ఉన్నప్పుడు తద్వారా ప్రయోజనం, పారితోషికం పొందుతున్నప్పుడు సబ్‌సెక్షన్(2) ప్రకారం దుష్ప్రవర్తనకు పాల్పడుతున్నట్టు భావించాలి.

**37. లోకాయుక్త అధికారులపై ఫిర్యాదులు :-**

(1) లోకాయుక్తలోని, అవినీతి నిరోధక శాఖలోని ఏ అధికారికి వ్యతిరేకంగానైనా

అవినీతికి పాల్పడినట్టు, తప్పిదం చేసినట్టు ఫిర్యాదు అందినా, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంకింద శిక్షార్హమైన అపరాధానికి పాల్పడినట్టు ఫిర్యాదు అందినా ఈ సెక్షన్‌కు అనుగుణంగా వ్యవహరించాలి.

(2) ఈ ఫిర్యాదు అందిన 30 రోజులలోగా లోకాయుక్త ఫిర్యాదుపై గానీ, ఆరోపణపైగానీ విచారణ పూర్తిచేయాలి.

(3) లోకాయుక్తలోని, లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న వ్యవస్థలోని ఏ అధికారి మీదనైనా వచ్చిన ఫిర్యాదును విచారిస్తున్నప్పుడు అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల ప్రకారం –

(ఎ) అలాంటి అధికారి లేదా ఉద్యోగి లోకాయుక్తలో, లేదా లోకాయుక్త నియోగించిన లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న ఆ వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం వల్ల విచారణపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనుకున్నప్పుడు; లేదా

(బి) లోకాయుక్తలోని లేదా లోకాయుక్త నియోగించిన లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న సంస్థ అధికారి లేదా ఉద్యోగి సాక్ష్యాన్ని ఏ పద్ధతిలోనైనా ధ్వంసం చేస్తాడని గానీ, మారుస్తాడని గానీ, సాక్షులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాడని గాని భావించినప్పుడు లోకాయుక్త ఉత్తర్వు జారీ చేసి అలాంటి అధికారిని లేదా ఉద్యోగిని సస్పెండ్ చేయాలి. లేదా లోకాయుక్త నియోగించిన, లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న వ్యవస్థను అంతకుముందు అప్పగించిన బాధ్యతల నుంచి తప్పించాలి.

(4) విచారణ పూర్తి అయిన తర్వాత 1988 నాటి అవినీతి నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హమైన అపరాధానికి పాల్పడినట్టు లేదా తప్పిదం చేసినట్టు ప్రాథమికంగా లోకాయుక్త సంతృప్తి చెందితే విచారణ పూర్తి అయిన తర్వాత పదిహేను రోజులలోగా అలాంటి లోకాయుక్త అధికారిని లేదా, ఉద్యోగిని లేదా లోకాయుక్త నియోగించిన లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న సంస్థను ప్రాసిక్యూట్ చేయడానికి ఉత్తర్వు జారీ చేయాలి;

అయితే అలాంటి లోకాయుక్త అధికారికి లేదా ఉద్యోగికి లేదా లోకాయుక్త నియోగించిన లేదా లోకాయుక్తతో సంబంధం ఉన్న సంస్థకు తమ వాదన వినిపించడానికి సహేతుకమైన అవకాశం కల్పించకుండా అలాంటి ఆదేశం జారీ చేయకూడదు.

## అధ్యాయం XI
## ప్రత్యేక కోర్టు నష్టాన్ని అంచనా వేయడం, ఆ నష్టాన్ని రాబట్టడం

**38. ప్రత్యేక కోర్టు నష్టాన్ని అంచనా వేయడం, ఆ నష్టాన్ని రాబట్టడం :-**

1998 నాటి అవినీతి నిరోధక చట్టం ప్రకారం ఏ ప్రజా సేవకుడు అయినా అపరాధానికి పాల్పడినట్టు నిర్ధారణ అయితే అప్పటికి అమలులో ఉన్న మరే చట్టంతో నిమిత్తం లేకుండా ప్రత్యేక కోర్టు ఆ ప్రజాసేవకుడు సదుద్దేశంతో చేసిన చర్యలు, తీసుకున్న నిర్ణయాలవల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగిందని భావిస్తే ఆ నష్టాన్ని, సాధ్యమైతే, నికరంగా తేల్చగలిగితే ప్రత్యేక కోర్టు ఆ నష్టాన్ని ఆ ప్రజాసేవకుడి నుంచి రాబట్టాలి;

ఈ నష్టాలు ఆ ప్రజా సేవకుడు చేసిన చర్యలు, తీసుకున్న నిర్ణయాల వల్ల లబ్ధి పొందిన వారితో కలిసి కుట్రపన్నినందువల్ల నష్టం కలిగిందని భావిస్తే ప్రత్యేక కోర్టు దానికి కారణాలను లిఖిత పూర్వకంగా నమోదు చేసి అలా లబ్ధి పొందిన వ్యక్తినుంచి, లేదా లబ్ధి పొందిన వ్యక్తుల నుంచి దామాషా ప్రకారం రాబట్టాలి.

## అధ్యాయం XII
## నిధులు, అకౌంట్లు, ఆడిట్

**39. బడ్జెట్ :-**

ప్రతి ఆర్థిక సంవత్సరంలో లోకాయుక్త నిర్దేశిత పద్ధతిలో, నిర్దేశిత సమయానికి లోకాయుక్తకు సమకూరిన రాబడిని, అయిన ఖర్చును అంచనా వేసి వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ తయారు చేసి సమాచారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలి.

**40. రాష్ట్రప్రభుత్వ గ్రాంట్లు :-**

లోకాయుక్త అధిపతికి, సభ్యులకు వేతనాలు, భత్యాలు చెల్లించడానికి, అధికారులకు, ఇతర సిబ్బందికి వేతనాలు, భత్యాలు, పింఛన్లు చెల్లించడానికి, నిర్వహణ ఖర్చులకోసం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఆమోదం పొంది లోకాయుక్తకు గ్రాంట్లు మంజూరు చేయాలి.

**41. వార్షిక అకౌంట్ల వివరాలు**

(1) లోకాయుక్త సముచిత పద్ధతిలో అకౌంట్లు, ఇతర సంబంధిత రికార్డులు తయారు చేసి వార్షిక అకౌంట్ల వివరాలను అకౌంటెంట్ జనరల్‌ను

సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించే పద్ధతిలో వార్షిక అకౌంట్ల వివరాలు ప్రకటించాలి.

(2) లోకాయుక్త అకౌంట్లను అకౌంటెంట్ జనరల్ నిర్దేశించే పద్ధతిలో, నిర్ణీత సమయానికి అకౌంటెంట్ జనరల్ ఆడిట్ చేయాలి.

(3) లోకాయుక్త అకౌంట్లు ఆడిట్‌కు సంబంధించినంత మేరకు ఈ చట్టం ప్రకారం అకౌంటెంట్ జనరల్‌కు, లేదా అకౌంటెంట్ జనరల్ నియమించిన వ్యక్తికి ఆడిట్ చేయడానికి ప్రభుత్వ అకౌంట్లను తనిఖీ చేయడానికి ఉండే హక్కులు, విశేషాధికారాలే ఉంటాయి. ముఖ్యంగా ఖాతపుస్తకాలు, అకౌంట్లు, సంబంధిత రశీదులు, ఇతర పత్రాలు, కాగితాలు, లోకాయుక్త కార్యాలయాల తనిఖీకి సమర్పించాలని అడిగే హక్కు ఉంటుంది.

(4) అకౌంటెంట్ జనరల్ లేదా ఆయన నియమించిన అధికారి అధీకృతం చేసిన లోకాయుక్త అకౌంట్లను, ఆ ఆడిట్ నివేదికతో పాటు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలి. వాటిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విధాన సభ ముందుంచాలి.

**42. రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలు మొదలైనవి సమర్పణ :-**

లోకాయుక్త అధికార పరిధిలోని లెక్కలను, వివరాలను, ఇతర సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో రూపంలో, విధానంలో లేదా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందజేయాలి.

## అధ్యాయం XIII
## ఆస్తులు ప్రకటన

**43. ఆస్తుల ప్రకటన :-**

(1) ప్రతి ప్రజాసేవకుడు నిర్దేశించిన పద్ధతిలో లేదా ఈ చట్టం ప్రకారం తన ఆస్తుల, అప్పుల వివరాలు ప్రకటించాలి.

(2) ప్రతి ప్రజాసేవకుడు తన పదవి చేపట్టడానికి ప్రమాణం చేసిన రోజునుంచి 30 రోజులలోగా చట్టబద్ధమైన అధికారికి ఈ కింది సమాచారం అందజేయాలి–

(ఎ) తనకు, తన జీవిత భాగస్వామికి, తన మీద ఆధారపడిన సంతనానికి,

ఉమ్మడిగా గానీ, విడివిడిగా గానీ, తమ యాజమాన్యంలో ఉన్నవిగానీ, తమకు లబ్ధి కలిగే ఆస్తుల వివరాలు;

(బి) తన, తన జీవిత భాగస్వామి, తనమీద ఆధారపడిన సంతనం అప్పులు

(3) ప్రజా సేవకుడు ఈ చట్టం అమలులోకి వచ్చే సమయానికి సబ్‌సెక్షన్(2)లో ప్రస్తావించినట్టుగా తన ఆస్తిపాస్తుల వివరాలను ఈ చట్టం అమలులోకి వచ్చిన 30 రోజులలోగా చట్టబద్ధ అధికారికి సమర్పించాలి.

(4) ప్రతి ప్రజా సేవకుడి ప్రతిఏటా జూలై 31న గానీ, అంతకు లోపుగానీ సబ్‌సెక్షన్(2)లో ప్రస్తావించినట్టు ఆ సంవత్సరం మార్చి31 నాటికి తన ఆస్తిపాస్తుల వివరాలు సమర్పించాలి.

(5) సబ్‌సెక్షన్ (2) లేదా సబ్‌సెక్షన్(3), సబ్‌సెక్షన్(4) ప్రకారం వార్షిక వివరాలను నిర్దేశిత పద్ధతిలో, రూపంలో చట్టబద్ధమైనఅధికారికి సమర్పించాలి.

(6) ప్రతి కార్యాలయం లేదా ప్రతి విభాగం చట్టబద్ధ అధికారి అలాంటి వివరాలను అన్నింటినీ ఆ సంవత్సరం ఆగస్టు 31లోగా ఆ అధికారి లేదా ఆ విభాగం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలి.

**వివరణ :–** ఈ సెక్షన్‌కు సంబంధించినంత వరకు "ఆధారపడిన సంతానం" అంటే ప్రత్యేక సంపాదన వనరులు లేకుండా జీవించడానికి ఆ ప్రజా సేవకుడిపై ఆధారపడిన కొడుకులు, కుతుళ్లు.

**44. కొన్ని సందర్భాలలో అవినీతి పద్ధతిల్లో ఆస్తులు సమకూర్చుకున్నట్లు భావించడం**

**ఏ ప్రజాసేవకుడైనా ఉద్దేశపూర్వకంగా గానీ, లేదా హేతుబద్ధమైన కారణాలు లేకుండా గానీ ఈ కింది విషయాల్లో విఫలమైతే–**

(ఎ) తన ఆస్తిపాస్తులు ప్రకటించడం; లేదా

(బి) అలాంటి ఆస్తుల విషయంలో తప్పుదారి పట్టించే సమాచారం ఇవ్వడం, ప్రకటించకుండా ఉన్న ఆస్తులకు మించిన ఆస్తులు కలిగి ఉండడం లేదా తప్పుడు సమాచారం అందించడం జరిగితే అప్పుడు అలాంటి ఆస్తులను, మరో రకంగా నిరూపిస్తే తప్ప ఆ ఆస్తులు ఆ ప్రజాసేవకుడికి చెందినవని భావించి, అవి అవినీతి పద్ధతుల ద్వారా సమకూర్చుకున్నవని పరిగణించాలి. నిర్దేశించిన కనీస విలువగల ఆస్తులకన్నా లోబడి ఉన్నప్పుడు అయితే చట్టబద్ధమైన అధికారి ఆస్తిపాస్తుల ప్రకటన నుంచి మినహాయింపు ఇవ్వవచ్చు.

# అధ్యాయం XIV

## అపరాధాలు, జరిమానాలు

**45. తప్పుడు ఫిర్యాదులపై ప్రాసిక్యూషన్, ప్రజాసేవకుడికి నష్టపరిహారం మొదలైనవి చెల్లించడం.**

(1) ఈ చట్టంలో ఏమి చెప్పనప్పటికీ, ఈ చట్టం కింద ఎవరైనా తప్పుడు, నిస్సారమైన క్షోభ కలిగించే ఫిర్యాదు చేసినప్పుడు
ఆ విషయం నిర్ధారణ అయితే ఆ వ్యక్తికి ఏడాది దాకా జైలుశిక్ష, లక్షరూపాయలదాకా జరిమానా విధించాలి.

(2) సబ్‌సెక్షన్ (1) కింద అపరాధన్ని ప్రత్యేక కోర్టు మినహా మారే కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు.

(3) సబ్‌సెక్షన్ (1) కింద తప్పుడు, నిస్సారమైన, క్షోభ కలింగించే ఫిర్యాదు చేసిన వ్యక్తి మినహా, లేదా లోకాయుక్త అధీకృతం చేసిన అధికారి మినహా ఇతరులు చేసిన ఫిర్యాదును ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు.

(4) సబ్‌సెక్షన్ (1) కింద అపరాధంపై ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిర్వహించాలి. ఆ ప్రాసిక్యూషన్‌కు అయ్యే ఖర్చులన్నీ రాష్ట్ర ప్రభుత్వం భరించాలి.

(5) ఈ చట్టం ప్రకారం తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తి (వ్యక్తి అయినా, సంఘం అయినా, కొంత మందితో కూడిన సంస్థ అయినా లేదా ట్రస్ట్ అయినా రిజిస్టర్ అయినా కాకపోయినా) మీద అపరాధం నిర్ధారణ అయితే ఆ వ్యక్తి ఎవరిమీద అయితే తప్పుడు ఫిర్యాదు చేశారో ఆ ప్రజాసేవకుడికి నష్టపరిహారం చెల్లించడంతో పాటు, ఆ కేసు వాదించడానికి ఆ ప్రజా సేవకుడికి అయిన న్యాయపరమైన ఖర్చులు ప్రత్యేక, కోర్టు నిర్ణయించిన మేరకు చెల్లించాలి.

(6) ఈ సెక్షన్‌లో ఉన్న ఏ అంశాలు సదుద్దేశంతో చేసిన ఫిర్యాదులకు వర్తించవు.
**వివరణ :-** ఈ సబ్‌సెక్షన్‌కు సంబంధించినంత వరకు "సదుద్దేశం" అంటే భారత శిక్షాస్మృతిలోని 52వ సెక్షన్‌లో ఉన్న అర్థమే వర్తిస్తుంది.

**46. వ్యక్తులతో కూడిన సంస్థ, సంఘం, ట్రస్ట్ తప్పుడు ఫిర్యాదు :-**

(1) సెక్షన్ (45)లోని సబ్‌సెక్షన్(1) ప్రకారం ఏ సంస్థ అయినా, కొందరు వ్యక్తులతో కూడిన సంస్థ అయినా (రిజిష్టర్ అయినా కాకపోయినా) అపరాధంచేసే

అపరాధం చేసినప్పుడు ఉన్న ప్రతి వ్యక్తి అంటే నేరుగా బాధ్యులైన వ్యక్తి, లేదా సంఘం లేదా వ్యక్తులతో కూడిన సంస్థ లేదా ట్రస్ట్ నిర్వహణకు బాధ్యులైన వారు లేదా ట్రస్ట్ అపరాధానికి పాల్పడినట్లు భావించి వారి మీద చట్టబద్ధంగా చర్య తీసుకుని తదనుగుణంగా శిక్షించడానికి అర్హులు.

ఈ సబ్ సెక్షన్‌లో ఏమి చెప్పినప్పటికీ ఈ చట్టం ప్రకారం శిక్షించడానికి అర్హుడైన వ్యక్తి కనక ఆ అపరాధం తనకు తెలియకుండా జరిగిందనీ తాను ఆ అపరాధం జరగకుండా సకల జాగ్రత్తలు తీసుకున్నానని రుజువు చేస్తే ఎలాంటి శిక్షకు అవకాశం ఉండదు.

(2) సబ్‌సెక్షన్ (1)లో ఏమి ఉన్నప్పటికీ ఏ సంఘం అయినా, వ్యక్తులతో కూడిన సంస్థ అయినా లేదా ట్రస్ట్ అయినా (రిజిష్టర్ అయినా కాకపోయినా) ఈ చట్టం ప్రకారం అపరాధం చేసినట్టు నిర్ధారణ అయితే, ఆ అపరాధం ఆ సంఘం లేదా కొందరు వ్యక్తులతో కూడిన సంస్థ లేదా ట్రస్ట్‌కు చెందిన డైరెక్టర్, మేనేజర్, కార్యదర్శి లేదా ఏ ఇతర అధికారి సమ్మతితో లేదా అంగీకారంతో జరిగినట్టు నిర్ధారణ అయితే వారు ఆ అపరాధానికి పాల్పడినట్టు భావించి వారి మీద చర్య తీసుకుని తదనుగుణంగా శిక్షించాలి.

## అధ్యాయం XV

## స్వతంత్ర సంస్థలపై కమిటీ నియామకం

### 47. లోకాయుక్త నివేదికలు :-

లోకాయుక్త నిర్వర్తించిన పనిపై ప్రతి సంవత్సరం గవర్నర్‌కు నివేదిక సమర్పించడం లోకాయుక్త విధి. ఆ నివేదిక అందిన తర్వాత లోకాయుక్త సిఫార్సులపైన, సిఫార్సులలో వేటినైనా ఆమోదించకపోతే దానికి కారణాలను తెలియజేస్తూ తగిన వివరణలతో సహా గవర్నర్ ప్రభుత్వానికి ఒక ప్రతి పంపించాలి. ఆమోదించకపోవడానికి గల కారణాలను ప్రభుత్వ విధాన మండలికి సమర్పించాలి.

### 48. లోకాయుక్త పనితీరు పరిశీలనకు స్వతంత్ర సంస్థల కమిటీ నియామకం :-

(1) ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత వీలైనంత త్వరగా స్వతంత్ర సంస్థల కమిటీ పేరును విధాన సభ స్థాయీ సంఘాన్ని నియమించాలి.

(2) ఈ కమిటీలో మంత్రులు కాని శాసన సభ్యులను సభ్యులుగా నియమించాలి. ఇందులో ప్రభుత్వ పక్షానికి, ప్రతిపక్షానికి సమానమైన ప్రాతినిధ్యం ఉండాలి. ప్రతిపక్ష సభ్యులలో ఒకరు కమిటీకి అధ్యక్షత వహించాలి. లోకాయుక్త సమక్షంలో ఫిర్యాదు పరిశీలనలో ఉన్న విధాన సభ సభ్యులు ఎవరికీ ఈ కమిటీలో స్థానం ఉండకూడదు.

(3) స్థాయీ సంఘం నిర్ణీత సమయం ప్రకారం లోకాయుక్త పనితీరును పరిశీలించాలి.

(4) సబ్‌సెక్షన్ (3)లోని అంశాలతో నిమిత్తం లేకుండా ఈ కమిటీ విధుల్లో ఇతర విషయాలతో పాటు ఈ కిందివి ఉండాలి.

(ఎ) లోకాయుక్త వినియోగిస్తున్న అధికారాల పర్యవేక్షణ, సమీక్ష,

(బి) లోకాయుక్త సంబంధించినంత మేరకు, లేదా వ్యవస్థ విధులకు సంబంధించి తాను సముచితం అనుకున్న రీతిలో ఏ అంశం మీద అయినా విధాన సభ దృష్టికి వెళ్లాలనుకున్న అంశాలను విధాన సభకు నివేదించాలి,

(సి) లోకాయుక్త గవర్నర్‌కు సమర్పించిన వార్షిక నివేదికను, ఆ నివేదికలోని అంశాలను, తద్వారా ఉత్పన్నమయ్యే విషయాలను, అలాంటి ఏ నివేదికనైనా పరీక్షించాలి.

(డి) అవినీతి పద్ధతులు, విధానాలు, ఆచరణల్లో ఉన్న ధోరణులను పరిశీలించడం, అవినీతి ప్రవర్తనకు సంబంధించిన అంశాలను విధాన సభకు నివేదించడం, లోకాయుక్త పనితీరులో చేయదగిన మార్పులు, నిర్మాణ వ్యవస్థల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో ప్రక్రియల్లో మార్పులు విధాన సభకు నివేదించడం,

(ఇ) ఆ వ్యవస్థ విధులకు సంబంధించి విధాన సభలో ప్రస్తావనకు వచ్చిన అంశాలను విచారించడం, ఆ అంశంపై విధాన సభకు నివేదించడం;

ఈ సబ్ సెక్షన్‌లో ఉన్న ఏ అంశం అయినా కమిటీకి ఈ కింది అధికారాలు ఇవ్వకూడదు–

(ఎ) నిర్దిష్ట ప్రవర్తనకు సంబంధించిన వ్యవహారంపై దర్యాప్తు; లేదా

(బి) నిర్దిష్ట ఫిర్యాదుపై దర్యాప్తు చేయడానికి, లేదా దర్యాప్తు చేయకూడదని లేదా దర్యాప్తును నిలిపివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని పునర్‌పరిశీలన, లేదా

(సి) నిర్దిష్ట దర్యాప్తుకు లేదా ఫిర్యాదుకు సంబంధించిన కమిషన్ నిర్ధారణలను, సిఫార్సులను, కృతనిశ్చయాలను పునర్‌పరిశీలన.

(5) ఈ కమిటీ అనుసరించే ప్రక్రియ ఆ కమిటీయే నిర్ణయించుకోవాలి.

## అధ్యాయం XVI

### ఇతరాలు

**49.ప్రస్తుతం అమలులో ఉన్న ఏ ఇతర చట్టం ద్వారానైనా ఉద్భవించిన అప్పీళ్లపై లోకాయుక్త అప్పీలేట్ వ్యవస్థగా వ్యవహరించడం.**

ప్రజోపయోగ సేవలు అందించడం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం మొదలైన అంశాలపై ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ద్వారా ఉద్భవించే అప్పీళ్లకు సంబంధించి, ఏ ప్రభుత్వ వ్యవస్థ నిర్ణయాలకు సంబంధించి అయినా 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలో తేలిన అంశాలపై నిర్ణయాలకు సంబంధించి లోకాయుక్త తుది అప్పీలేట్ వ్యవస్థగా వ్యవహరించాలి.

**50. ప్రజా సేవకులు సదుద్దేశంతో చేసిన పనికి రక్షణ :-**

ఏ ప్రజా సేవకుడైనా తన అధికార విధుల నిర్వహణలో భాగంగా లేదా తన అధికారాలను వినియోగించి సదుద్దేశంతో చేసిన పనిపై ఈ చట్టం ప్రకారం ఎలాంటి వ్యాజ్యం, ప్రాసిక్యూషన్ లేదా న్యాయపరమైన కార్యకలాపాలు ఉండకూడదు.

**51. సదుద్దేశంతో ఇతరులు చేసిన పనికి రక్షణ :-**

లోకాయుక్తకు వ్యతిరేకంగా గానీ, ఏ అధికారి, ఉద్యోగి, సంస్థ లేదా ఏ వ్యక్తికి వ్యతిరేకంగా గానీ సదుద్దేశంతో చేసిన పనిపై ఈ చట్టం కింద లేదా దానికి అనుగుణంగా రూపొందించిన నియమనిబంధనల ప్రకారం ప్రాసిక్యూషన్ లేదా చట్టపరమైన కార్యకలాపాలు ఉండకూడదు.

**52. ప్రజా సేవకులుగా లోకాయుక్త సభ్యులు, అధికారులు, ఉద్యోగులు :-**

ఈ చట్టంలోని అంశాల ప్రకారం పనిచేస్తున్న, లేదా పని చేస్తున్నారనుకుంటున్న

లోకాయుక్త అధిపతి, సభ్యులు, అధికారులు, ఇతర ఉద్యోగులు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 21 ప్రకారం ప్రజా సేవకులుగా పరిగణనలోకి వస్తారు.

**53. కొన్ని సందర్భాలలో వర్తించే పరిమితి :-**

ఫిర్యాదులో పేర్కొన్న అపరాధం జరిగి 7 ఏళ్లు పూర్తి అయి ఉంటే ఆ ఫిర్యాదుపై లోకాయుక్త విచారించకూడదు, దర్యాప్తు చేయకూడదు.

**54. అధికార పరిధిపై నిషేధం :-**

ఈ చట్టం ప్రకారం లోకాయుక్తకు అధికారం ఉన్న ఏ అంశాన్ని అయినా నిర్ణయించే అధికార పరిధి ఏ సివిల్ కోర్టుకు ఉండదు.

**55. న్యాయ సహాయం :-**

ఈ చట్టం కింద ఏ వ్యక్తి మీదనైనా లోకాయుక్తలో ఫిర్యాదు ఉంటే లోకాయుక్త సమక్షంలో తన కేసును వాదించుకోవడానికి ఆ వ్యక్తికి న్యాయసహాయం అవసరం అయితే లోకాయుక్త ఆ న్యాయ సహాయం అందించాలి.

**56. ప్రజాసేవకుల పునర్నియామకంపై నిషేదం :-**

పదవీ విరమణ తర్వాత, రాజీనామ చేసిన తర్వాత రెండేళ్ల కాలం ముగిసే దాకా ఏ ప్రభుత్వ అధికారి అయినా తాను అధికార పదవిలో ఉన్నప్పుడు వ్యవహరించిన వ్యక్తులు, కంపెనీ లేదా సంస్థతో సంబంధం ఉన్న ఉద్యోగం, బాధ్యతలు, సలహాదారుల బాధ్యతలు చేపట్టకూడదు.

**57. లంచం ఇచ్చే వారికి ప్రత్యేక కోర్టు నుంచి మినహాయింపు :-**

లంచం ఇచ్చిన వారు గనుక తాను లంచం ఇస్తున్నానని స్వచ్ఛందంగా తెలిపి లంచం తీసుకున్నవారిని/ప్రజాసేవకుడిని గురించి సమయానికి లోకాయుక్తకు సమాచారం అందిస్తే వారికీ రక్షణ కల్పించవచ్చు. అయితే అలా లంచం ఇచ్చేవారు తాము లంచం ఇవ్వడం వల్ల ఒనగూరే ప్రయోజనాన్ని, లబ్ధిని సంపూర్ణంగా, వదులు కోవడానికి సిద్ధపడాలి, ఒకవేళ లంచం ఇచ్చేవారు అందజేసే సమాచారం తప్పు అని ఆ తర్వాత తేలితే ప్రత్యేక కోర్టు ఆ రక్షణను ఉపసంహరించుకోవచ్చు.

**58. చట్టానికి అధిగమించే ప్రభావం :-**

ఈ చట్టంలోని అంశాలకు ఈ చట్టంలో తప్ప మిగతా ఏ చట్టంలో నైనా లేదా మరే దానిలోనైనా ఈ చట్టం కాకుండా మరో చట్టం చేయడం వల్ల తలెత్తే పొసగని అంశాలను అధిగమించే ప్రభావం ఉంటుంది.

**59. నిబంధనలు రూపొందించే అధికారం :-**

(1) ఈ చట్టంలోని అంశాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గజెట్‌లో ఉత్తర్వు ప్రకటించి నిబంధనలు రూపొందించి.

(2) ముఖ్యంగా, అధికారాలు కోల్పోవడం అన్న సాధారణాంశానికి సంబంధం లేకుండా అలాంటి నిబంధనలు అన్నింటికీ లేదా ఈ కింది అంశాలన్నింటికీ వర్తిస్తాయి.

(ఎ) సెక్షన్ 2లోని సబ్ సెక్షన్ (1) లోని క్లాజ్ (డి)లో ప్రస్తావించిన ఫిర్యాదు ఫారం;

(బి) సర్చ్ కమిటీ పదవీ కాలం, ఆ కమిటీ సభ్యులకు చెల్లించే ఫీజు, భత్యాలు, సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (5) కింద పేర్ల జాబితాను ఎంపిక చేసే విధానం;

(సి) సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ (2) లోని అంశాల ప్రకారం నియామకం చేసే పోస్ట్ లేదా పోస్ట్‌లు;

(డి) సెక్షన్ 25లోని సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (vi) ప్రకారం లోకాయుక్తకు ఉండే అధికారాలకు సంబంధించిన ఇతర విషయాలు;

(ఇ) సెక్షన్ 27లోని సబ్ సెక్షన్(2) కింద సామాగ్రితో సహా జప్తు ఉత్తర్వును ప్రత్యేక కోర్టుకు పంపించే విధానం;

(ఎఫ్) సెక్షన్ 35లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం అభ్యర్ధన లేఖ పంపే విధానం;

(జి) 39వ సెక్షన్ కింద తదుపరి ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ తయారు చేయడంలో రాబడి, వ్యయానికి సంబంధించి ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్ తయారు చేసే పద్ధతి, సమయం.

(హెచ్)సెక్షన్ 41లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం అకౌంట్ల నిర్వహణ విధానం, ఇతర సంబంధిత రికార్డుల నిర్వహణా విధానం;

(ఐ) సెక్షన్ 42లోని సబ్ సెక్షన్(1) ప్రకారం వివరాలతో సహా రిటర్నులు, వివరాలు రూపొందించే విధానం, పద్ధతి;

(జె) సెక్షన్ 43లోని సబ్ సెక్షన్(5) ప్రకారం కార్యక్రమాల సారాంశాన్ని పొందుపరుస్తూ వార్షిక నివేదిక తయారుచేసే విధానం, పద్ధతి;

(కె) సెక్షన్ 43లోని సబ్‌సెక్షన్ (5) ప్రకారం ప్రజాసేవకుడు వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సిన విధానం;

(ఎల్) సెక్షన్ 44లోని అంశాల ప్రకారం చట్ట బద్ధమైన అధికారి ప్రజాసేవకుడు ఆస్తి పాస్తులు ప్రకటించడం కోసం అందజేసే సమాచారానికి సంబంధించి కనీస విలువ నిర్ణయించడం;

(ఎం) నిర్దేశించిన లేదా నిర్దేశించవలసిన మరే అంశం అయినా.

**60. నిబంధనలు రూపొందించడానికి లోకాయుక్తకు అధికారం :-**

(1) ఈ చట్టంలోని అంశాలకు, దాని కింద రూపొందించిన నిబంధనలకు లోబడి లోకాయుక్త అధికార గజెట్‌లో ఉత్తర్వు జారీ చేయడం ద్వారా ఈ చట్టంలోని అంశాలను అమలు చేయడానికి నిబంధనలు రూపొందించే అధికారం ఉంటుంది.

(2) ముఖ్యంగా, అధికారాలు కోల్పోతామన్న సాధారణ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఆ నిబంధనలు ఈ కింద పేర్కొన్న అంశాలన్నింటికి గానీ, కొన్నింటికి గానీ వర్తిస్తాయి:-

(ఎ) లోకాయుక్త కార్యదర్శి, ఇతర అధికారులు, సిబ్బంది పని పరిస్థితులు, వారి వేతనాలు, భత్యాలు, సెలవులు లేదా పింఛన్లకు సంబంధించిన అంశాలలో సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ (3) ప్రకారం గవర్నర్ ఆమోదం అవసరం;

(బి) సెక్షన్ 18లోని సబ్ సెక్షన్(7) ప్రకారం లోకాయుక్త పరిశీలిస్తున్న కేసులకు సంబంధించిన సమాచారం, అందిన ఫిర్యాదుల పరిస్థితి, లేదా తేల్చిన ఫిర్యాదుల వ్యవహారం రికార్డులు, సాక్ష్యాలతో సహా లోకాయుక్త వెబ్‌సైట్లో పొందుపరిచే పద్ధతి;

(సి) సెక్షన్ 18లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం దర్యాప్తు నిర్వహించే విధానం, ప్రక్రియ;

(డి) ఈ చట్టం కింద అవసరమైన లేదా నిర్దేశించే మరే ఇతర అంశం అయినా

**61. నియమ నిబంధనలు అమలు :-**

ఈ చట్టం కింద రూపొందించే నియమ నిబంధనలన్నింటినీ వాటిని రూపొందించిన వెంటనే విధానసభ సమావేశం అవుతున్న సమయంలో 30 రోజులలోగా లేదా రెండు వరస సమావేశాల కాలంలో 30 రోజుల లోగా, సమావేశం ముగిసిన వెంటనే మరో సమావేశకాలం లేదా పైన చెప్పిన వరస సమావేశాల సమయంలో ఉభయ సభల్లో ప్రతిపాదించి, ఉభయ సభలు నియమ నిబంధనలకు మార్పులు చేర్పులు చేయవచ్చు లేదా ఉభయ సభలు నియమ నిబంధనలకు మార్పులు చేర్పులు అవసరం లేదని భావించవచ్చు. మార్పులు చేర్పులు ఉంటే ఆ తర్వాత ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. అయితే ఈ మార్పులు చేర్పులు లేదా రద్దు అంతకు ముందు ఆ నిబంధనలకు అనుగుణంగా చేసిన పని క్రమబద్ధతపై అపోహలకు తావు లేకుండా ఉండాలి.

**62. రద్దు, పొదుపు :-**

(1)1983 నాటి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టం దానికి చేసిన సవరణలతో సహా ఇందు మూలంగా రద్దు అవుతుంది.

(2)ఈ రద్దుతో నిమిత్తం లేకుండా ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త తనకు సంక్రమించిన అధికారాలను ఆధారంగా చేసిన, లేదా చేసినట్టు భావించిన పనులన్నీ ఈ చట్టంలోని అధికారాల ప్రకారం ఆ పనులు చేసిన సమయంలో ఈ చట్టం అమలులో ఉన్నట్టుగా భావించే చేసిన పనులుగా పరిగణించాలి.

**63. అడ్డంకులు తొలగించే అధికారం :-**

(1) ఈ చట్టంలోని అంశాలను అమలు చేయడంలో ఏవైన అడ్డంకులు ఎదురైతే ప్రభుత్వం గజెట్‌లో ఉత్తర్వు ప్రకటించడం ద్వారా ఈ చట్టంలోని అంశాలతో పొంతన కుదరకుండా ఉండని రీతిలో అడ్డంకులను తొలగించడానికి అవసరమైన పద్ధతిలో అడ్డంకులను తొలగించాలి.

ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలం గడిచిన తర్వాత అలాంటి ఏ ఉత్తర్వు జారీ చేయకూడదు.

(2) ఈ సెక్షన్ ప్రకారం జారీ చేసిన ఏ ఉత్తర్వును అయినా, ఆ ఉత్తర్వును రూపొందించిన వెంటనే రాష్ట్ర చట్టసభ ముందు ఉంచాలి.

## లక్ష్య ప్రకటన, కారణాలు

రాష్ట్రంలో అమలులో ఉన్న లోకాయుక్తను పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందన్న భావన చాలాకాలంగా ఉంది. పార్లమెంట్‌లోనూ, ఇతర చట్టసభల్లోనూ ఇలాంటి శాసన పరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న 1983 నాటి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టాన్ని తీవ్రంగా సవరించి పటిష్ఠమైన, స్వతంత్రమైన అవినీతి నిరోధక వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉన్నందువల్ల ప్రస్తుతం ఉన్న చట్టం స్థానంలో ఈ బిల్లును ప్రతిపాదించడం జరుగుతోంది.

ఈ బిల్లులో 2011 డిశంబర్‌లో లోక్‌సభ ఆమోదించిన 2011 నాటి లోకాయుక్త, ఉపలోకాయుక్త బిల్లులాగే ఉంది కాని కొద్దిపాటి మార్పులు ఉన్నాయి. అవినీతి నిరోధక శాఖను లోకాయుక్త పరిధిలోకి తీసుకురావడం జరిగింది. అవినీతి నిరోధక, యంత్రాంగాన్ని వికేంద్రీకరించడానికి ప్రతి జిల్లాలో, ప్రతి కార్పొరేషన్‌లో అంబుడ్స్‌మన్ నియామకానికి అవకాశం కల్పించడమైంది. విధానసభకు చెందిన సభ్యులతో “స్వతంత్ర సంస్థల కమిటీ” ఏర్పాటుకు అవకాశం ఉంది.

ఈ కమిటీ స్థూలంగా లోకాయుక్త పనితీరును పర్యవేక్షిస్తుంది.

ఈ కింద పేర్కొన్న ప్రజా సేవకుల మీద వచ్చే ఆరోపణలను దర్యాప్తు చేయడానికి ఈ బిల్లు లోకాయుక్తను, అంబుడ్స్‌మెన్‌ను నియమించడానికి అవకాశం కల్పిస్తోంది. వారు–

- ముఖ్యమంత్రి,
- అందరు మంత్రులు, చట్టసభల సభ్యులు;
- రాష్ట్ర ప్రభుత్వంలోని అందరు అధికారులు;
- స్థానిక సంస్థల, రాష్ట్ర చట్టసభ చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన చట్టబద్ధ సంస్థల, కార్పొరేషన్ల సహకార సంఘాలతో సహా వాటి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు.
- పార్లమెంట్ చట్టం లేదా రాష్ట్ర చట్టసభ శాసనం ప్రకారం ఏర్పాటు చేసిన; సంపూర్ణంగా కానీ, పాక్షికంగా కానీ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వనరులతో నిర్వహించే లేదా రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని సంస్థలలో పనిచేసే అందరు అధికారులు పైన పేర్కొన్న క్లాసులోని ఉద్యోగులు, బోర్డు లేదా కార్పొరేషన్

లేదా సంస్థ లేదా కంపెనీ, లేదా సంఘం లేదా స్వయం ప్రతిపత్తి గల సంస్థ (ఏ పేరుతో పిలిచినా) సిబ్బంది.

- సంపూర్ణంగా కానీ, పాక్షికంగా కానీ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు ద్వారా నిర్దేశించే వార్షిక ఆదాయానికి మించిన సంఘం, వ్యక్తులతో కూడిన సంస్థ (రిజిష్టర్ అయినా కాకపోయినా, అమలులో ఉన్న చట్టానికి లోబడి ఉన్న లేకపోయినా) డైరెక్టర్, మేనేజర్, కార్యదర్శి లేదా ఇతర అధికారులు.

2012 నాటి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త బిల్లు ఇతర విషయాలతోపాటు ఈ కింది అవకాశాలను అవకాశం కల్పిస్తుంది –

(i) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లోకాయుక్త వ్యవస్థ, ప్రతిజిల్లా, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆంబుడ్స్‌మెన్ ఏర్పాటు, ఈ బిల్లు ప్రకారం అవినీతి ఆరోపణల విచారణకు;

(ii) లోకాయుక్త ప్రాసిక్యూషన్‌కు ప్రతిపాదించిన కేసులలో 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 197వ సెక్షన్, 1988 నాటి అవినీతి నిరోధక చట్టం ప్రకారం అనుమతి తీసుకోనవసరం లేకుండా చేయడం;

(iii) సోదాలు చేయడానికి, స్వాధీనం చేసుకోవడానికి, సివిల్ కోర్టులకు ఉండే కొన్ని అధికారాలను లోకాయుక్తకు ఇవ్వడం.

(iv) ప్రాథమికంగా అవినీతి పద్ధతుల్లో సమకూర్చుకున్న ఆస్తి ఉందని తేలితే ఆ ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి లోకాయుక్తకు, ఆ వ్యవస్థ అధీకృతం చేసిన అధికారికి అధికారం ఇవ్వడం;

(v) లోకాయుక్త ఎదుట ఫిర్యాదు చేయడానికి అపరాధం జరిగిన ఏడేళ్ల తర్వాత ఫిర్యాదు చేయడానికి అవకాశం లేకుండా చేయడం;

(vi) దర్యాప్తు చేసే సమయంలో పోలీసు అధికారులకు ఉండే అధికారులను లోకాయుక్తకు ఇవ్వడం;

(vii) లోకాయుక్త ఖర్చులను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి భరించడం;

(viii) విచారణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను వినియోగించుకోవడం;

(ix) అవినీతి ఆరోపణలున్న ప్రజాసేవకులను సస్పెండ్ చేయడానికి, బదిలీ చేయడానికి సిఫార్సు చేయడం.

(x) 1998 నాటి అవినీతి నిరోధక చట్టం ద్వారా ఉత్పన్నమయ్యే కేసులను వివరించడానికి లోకాయుక్త సిఫార్సు చేసిన ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయడం.

(xi) ప్రతి ప్రజా సేవకుడు తన ఆస్తిపాస్తులను ప్రకటించడం, లేదా అలా చేయకపోతే, తప్పుడు సమాచారం అందజేస్తే ఆ ప్రజా సేవకుడు ఆ ఆస్తులను అవినీతి పద్ధతుల్లో సంపాదించడని భావించడం.

(xii) తప్పుడు, క్షోభపెట్టే ఫిర్యాదులు చేసే వారిని ప్రాసిక్యూట్ చేసే అధికారం.

(xiii) లోకాయుక్త పనితీరును పరిశీలించడానికి చట్టసభ సభ్యులతో "స్వతంత్ర సంస్థల కమిటీ" ఏర్పాటు.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించింది.